# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 406 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.08.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875



## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## 10న తెలంగాణ క్యాబినెట్ భేటీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 7**

తెలంగాణ క్యాబినెట్ ఈనెల 10న భేటీ కానుంది. రాష్ట్ర సచివాలయంలోని సీఎం కాన్ఫరెన్స్ హాల్లో మధ్యాహ్నం 2 గంటలకు మంత్రివర్గం సమావేశం కానుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు, ప్రభుత్వ పథకాలపై చర్చించే అవకాశం ఉంది. అటు సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

## అద్దంకి, జగ్గారెడ్డికి కీలక బాధ్యతలు!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 7**

సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాలకు ఇన్చార్జిలను నియమించింది. అద్దంకి దయాకర్-కరీంనగర్, జగ్గారెడ్డి-హైదరాబాద్, పొన్నం-మెదక్, అడ్లూరి లక్ష్మణ్-వరంగల్, సంపత్ కుమార్-నల్గొండ, కుసుమకుమార్-మహబూబ్ నగర్ కు ఇన్చార్జిలను నియమిస్తూ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## రైతుల అకౌంట్లలోకి పీఎం కిసాన్ రూ.2వేలు పడేది అప్పుడేనా?



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 7**

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద 20వ విడత సాయం కింద కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు ఈ నెలలోనే రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలుస్తోంది. జులై 18న నిధులు విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈనెల 20న ప్రధాని మోదీ బిహార్లో పర్యటించనున్నారు. మోదీ పర్యటనకు 2 రోజుల ముందే పీఎం కిసాన్ నిధులు విడుదల చేసే ఛాన్స్ ఉందని జాతీయ మీడియా వెల్లడించింది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## ఈ నెలాఖరులోగా పదవుల భర్తీ



**హైదర్ బాద్ నివాస్ న్యూస్ జూలై 7**

రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులు, మండల, జిల్లా స్థాయి కాంగ్రెస్ కమిటీ పదవులను భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. ఈ మేరకు అర్హులైన నేతల పేర్ల జాబితాలను పీసీసీకి పంపాలని జిల్లా ఇన్చార్జి మంత్రులకు అధిష్ఠానం బాధ్యతలు అప్పగించింది. ఈ నెలాఖరులోగా వాటిని భర్తీ చేయాలని స్పష్టం చేసింది. ఆగస్టు 30కల్లా గ్రామస్థాయి పార్టీ కమిటీల నియామకాలన్నీ పూర్తిచేయాలని పీసీసీకి గడువు పెట్టింది.

## రేవంత్ నివాసం వద్ద ఉద్రిక్తత



**హైదర్ బాద్ నివాస్ న్యూస్ జూలై 7**

సీఎం రేవంత్ నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. జూబ్లీహిల్స్లోని సీఎం నివాసాన్ని ముట్టడించేందుకు పీడీఎస్ఈరీ కార్యకర్తలు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. నిరసన కారులను అరెస్ట్ చేసి జూబ్లీహిల్స్ పీఎస్కు తరలించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ ఎస్ పర్యటనకు బయలుదేరారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆయన ఢిల్లీకి వెళ్లనున్నారు. మెట్రోరైలు విస్తరణ ప్రాజెక్టుపై కేంద్రమంత్రితో సీఎం చర్చించనున్నారు.

## నారా లోకేశ్‌తో కేటీఆర్ రహస్య భేటీ.. ఆధారాలున్నాయన్న కాంగ్రెస్ నేత

**లోకేశ్, కేటీఆర్ రెండుసార్లు కలిశారన్న సామ రామ్మోహన్ రెడ్డి**

**భేటీ వెనుక ఉన్న ఉద్దేశాన్ని కేటీఆర్ బహిర్గతం చేయాలని డిమాండ్**

**తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతోందని ఆరోపణ**

**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 07**




వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్‌తో రహస్యంగా సమావేశమయ్యారని టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ భేటీ వెనుక ఉన్న ఉద్దేశాన్ని కేటీఆర్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతుంటే, కేటీఆర్ మాత్రం పక్క రాష్ట్ర మంత్రితో రహస్య మంతనాలు జరపడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. ఈ భేటీ ఒకసారి కాదు, రెండుసార్లు జరిగిందని సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించేందుకే ఈ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. "లోకేశ్‌ను కలవలేదని కేటీఆర్ ఖండిస్తే, ఆ భేటీకి సంబంధించిన పూర్తి వివరాలు, ఆధారాలను బయటపెడతాను" అని ఆయన సవాల్ విసిరారు. తెరవెనుక ఏం జరుగుతుందో ఈ సమావేశాలతోనే అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీఆర్ ప్రతిసవాళ్లు విసరడంపై సామ మండిపడ్డారు. రైతుల సంక్షేమంతో సహా అన్ని అంశాలపై చర్చించేందుకు సోమవారం అమరవీరుల స్థూపం వద్దకు రావాలని కేటీఆర్‌కు ఆయన సవాల్ విసిరారు. పదేళ్ల పాలనలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే పట్టించుకోని బీఆర్ఎస్‌కు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు.

## గవర్నర్, సిఎం ఆలోచనలకు అనుగుణంగా చెంచులకు 13 వేల ఇందిరమ్మ ఇండ్లు

**గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 9 వేల ఇందిరమ్మ ఇండ్లు**

**రేపు మున్ననూర్‌లో మంజూరు పత్రాలు అందజేయనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 7



సమాజంలో అత్యంత వెనుకబడిన చెంచులు దశాబ్దాల పాటు సొంత ఇండ్లకు నోచుకోలేదని వారి సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, మున్ననూర్, ఏటూరు నాగారం నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ)ల పరిధిలోని 21 నియోజకవర్గాలలో సాచురేషన్ పద్ధతిలో 13,266 చెంచు కుటుంబాలను ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో శాశ్వత గృహాలను నిర్మించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పలు సందర్భాలలో సూచించడం జరిగిందని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అనేక సందర్భాలలో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి, ముఖ్యంగా వారి నివాస గృహాల నిర్మాణంపై అనేక సూచనలు చేశారని గవర్నర్ , ముఖ్యమంత్రి సూచనలు సలహాల మేరకు గిరిజన ప్రాంతాల్లో చెంచులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో భాగంగా సోమవారం నాడు అచ్చంపేట నియోజకవర్గం మున్ననూర్‌లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి చెంచులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్వయంగా తానే అందజేస్తున్నట్లు తెలిపారు. అడవులను నమ్ముకొని జీవించే గిరిజనులలో చెంచులు ఒక జాతి అని. వీరు అడవుల్లో వేటాడటం, అటవీ ఫలసాయం సేకరించి అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని . చిన్నచిన్న గుడిసెలు తప్ప వీరికి పక్కా ఇల్లు ఎలా ఉంటుందో ఊహకు అందని విషయమని, అలా అని ఆ అడవి ప్రాంతాల్ని వదలి వారు బతక లేరు. అందుకే వీరు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన కూడా చేయలేదన్నారు. ఉట్నూరు ఐటిడిఎ పరిధిలో (10, 836ఇండ్లు) మంచిర్యాల 157, నిర్మల్ 153, ఆసిఫాబాద్ 3371, బోథ్ 163, ఖానాపూర్ 2257, సిర్పూర్ 227, అదిలాబాద్ 2848, బెల్లంపల్లి 223, భద్రాచలం ఐటిడిఎ పరిధిలో అశ్వరావుపేట 274, మున్ననూర్ చెంచు స్పెషల్ ప్రాజెక్ట్ లో (2156) అచ్చంపేట్ 785, మహబూబ్‌నగర్ 245, పరిగి 63, తాండూర్ 174, కొల్లాపూర్ 105, కల్వకుర్తి 120, వికారాబాద్ 63, దేవరకద్ర 64, నాగార్జునసాగర్ 17, మొత్తంగా 13,266 ఇండ్లను చెంచులకు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తున్నామని, అయితే ఐటిడిఎ పరిధిలోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇండ్ల చొప్పున 8750 ఇండ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. గిరిజన ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసర్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.

## నయా టెక్నాలజీ.ఇక గంజాయి తాగే బ్యాచ్ కటకటాల పాలే.గంజాయి కేసుల్లో కొత్త టెక్నాలజీ.. స్పాట్‌లోనే టెస్టులతో పట్టేస్తున్న పోలీసులు!త్వరలో ఏపీకి కూడా నయా టెక్నాలజీ

**గంజాయి నిర్మూలనకు పోలీసుల సరికొత్త వ్యూహం**

**రంగంలోకి యూరిన్ టెస్ట్ కిట్లు.. స్పాట్‌లోనే పరీక్షలు**

**గంజాయి సేవించిన వారిని నిమిషాల్లో గుర్తింపు**

**యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రారంభమైన వినియోగం**

**పాజిటివ్ వస్తే నేరుగా పునరావాస కేంద్రానికి తరలింపు**

**హైదర్ బాద్ నివాస్ న్యూస్ జూలై 7**



తెలంగాణలో గంజాయి దందాను అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసు శాఖ మరో కీలక అడుగు ముందుకేసింది. గంజాయి సరఫరాదారులతో పాటు దానిని వినియోగించే వారిని కూడా గుర్తించేందుకు ఇప్పుడు సరికొత్త టెక్నాలజీని ప్రయోగిస్తున్నారు. గంజాయి సేవించారా? లేదా? అని స్పాట్‌లోనే తేల్చేసేందుకు వీలుగా యూరిన్ టెస్ట్ కిట్లను అందుబాటులోకి తెచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ విధానాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నారు. జిల్లా పరిధిలోని చౌటుప్పల్, భువనగిరి, బీబీనగర్, యాదగిరిగుట్ట వంటి కీలక పోలీస్ స్టేషన్లకు ప్రభుత్వం ఈ యూరిన్ కిట్లను సరఫరా చేసింది. అనుమానం ఉన్న వ్యక్తుల మూత్ర నమూనాలను ఈ కిట్ల ద్వారా పోలీసులు పరీక్షిస్తున్నారు. పరీక్షలో పాజిటివ్‌గా తేలితే, ఆ వ్యక్తి గంజాయి సేవించినట్లు నిర్ధారించి, తదుపరి చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల భువనగిరి పట్టణంలో ఓ వ్యక్తికి ఇలాగే పరీక్ష చేయగా పాజిటివ్ అని తేలింది. ఈ పరీక్షల్లో పాజిటివ్‌గా తేలిన వారిని కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా వారిని మత్తు నుంచి బయటపడేసేందుకు పునరావాస కేంద్రాలకు (రిహాబిలిటేషన్ సెంటర్లకు) పంపిస్తున్నారు. మరింత కచ్చితమైన నిర్ధారణ కోసం వారి రక్త నమూనాలను కూడా సేకరించి ల్యాబ్‌కు పంపిస్తున్నారు. ఈ విధానం ద్వారా గంజాయి వినియోగదారులను గుర్తించడమే కాకుండా వారికి గంజాయి ఎక్కడి నుంచి వస్తోంది? ఎవరు సరఫరా చేస్తున్నారు? అనే కీలక సమాచారాన్ని రాబట్టి, గంజాయి నెట్‌వర్క్ మూలాలను నిర్మూలించాలని పోలీసులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# డాక్టర్ గుగులోత్ రాజన్నకు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా డాక్టరేట్...




వరంగల్ జిల్లా జూలై, 07 నివాస్ న్యూస్ ప్రతినిధి:-. ములుగు జిల్లా మదనపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గుగులోత్ రాజన్న తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ శర్మ చేతుల మీదుగా కాకతీయ యూనివర్సిటీ నుండి హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మారుమూల గిరిజన ప్రాంతానికి చెందిన రాజన్న అనేక కష్టాలను ఎదుర్కొని ఈ గౌరవాన్ని సాధించడం ప్రేరణదాయకం గిరిజనుల అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అత్యంత ప్రశంసనీయం ఈ సందర్భంగా డాక్టర్ గుగులోత్ రాజన్నకు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తరపున రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రామ్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ధనవత్ శ్రీకాంత్ నాయక్ జర్నలిస్ట్ లావుడియా రాజు నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. అటు ములుగు మదనపల్లి గ్రామ ప్రజలు కూడా డాక్టర్ రాజన్నకు అభినందనలు తెలియజేస్తూ, గ్రామం గర్వపడే స్థాయికి ఆయన ఎదుగుదల కారణమని పేర్కొన్నారు....

# మక్తల్ మున్సిపల్ టౌన్ లో పెద్ద ఎత్తున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం.

## మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో పాడి ,పశుసంవర్ధక, డెయిరీ , క్రీడా, యువజన శాఖామంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశం మేరకు.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు సోమవారం పెద్ద ఎత్తున ప్రారంభమైనట్లు కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏ రవికుమార్ తెలిపారు. ఇందులో భాగంగా మక్తల్ మున్సిపాలిటీకి 300 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా. సోమవారం వరకు దాదాపుగా అన్ని వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గుపోసుకుని సంబంధిత అధికారులు ఆయా వార్డుల నాయకుల సమక్షంలో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించినట్లు తెలిపారు. గత పదేళ్లుగా తమకు ఎలాంటి ఇంటికి సంబంధించి లబ్ధి చేకూరలేదని. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని.. తిరిగి తాజాగా సీఎం రేవంత్ రెడ్డి / గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో పశుసంవర్ధక పాడి క్రీడా యోజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇండ్లు పెద్ద ఎత్తున మంజూరయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినందుకు జీవితాంతం తాము రుణపడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో వార్డుల నేతలు బి .గణేష్ కుమార్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, వల్లంపల్లి లక్ష్మణ్, శాలంబిన్ ఉమర్, ప్రవీణ్ కుమార్ ,వాకిటి శ్యామ్, వాకిటి హనుమంతు, ఫయాజ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కల్లూరి గోవర్ధన్, గుంతలి శివకుమార్, కొండయ్య, రమేష్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, టీవీ9 వెంకటేష్, వాకిటి రాజు ,వాకిటి భాస్కర్, వాకిటి కృష్ణ, వాకిటి భీమేష్, హౌసింగ్ డిఈ హరికృష్ణ,,ఏఈ వినయ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డ్ ఆఫీసర్స్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు/మున్సిపల్,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 8న నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బోనాలు



సంగారెడ్డి: జులై 7 (నివాస్ న్యూస్ ప్రతినిధి) ఆషాడమాస బోనాలను నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8న మంగళవారం నిర్వహించనున్నట్లు నాయి బ్రాహ్మణ ఉద్యోగ సంఘం నాయకులు సుకుమార్ తెలిపారు. బోనాల సన్నాహక సమావేశాన్ని ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఆషాడ మాస బోనాల సమర్పణలో నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సాంప్రదాయాల మేరకు నాయి బ్రాహ్మణులు గ్రామ దేవతలకు బోనాలను సమర్పించడం తప్పనిసరి అని గుర్తు చేశారు. నాయి బోనాల ఊరేగింపులో నాయి సంఘీయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా కోరారు. బోనాల ఊరేగింపు స్థానిక ఐబి అతిథి గృహం నుండి ప్రారంభమై నల్ల పోచమ్మ మందిరం గుండా అస్తబల్ రేణుక ఎల్లమ్మ ఆలయం వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మహిళ విభాగం నాయకురాలు సుధామణి, నాయకులు యాదయ్య, సత్యం, సాయినాథ్, రాజారామ్, దత్తయ్య, కిరణ్, నాగభూషణం, గోపాల్, నర్సింలు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# బంజారా ప్రముఖులను ఘనంగా సన్మానించిన బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ గిరిజన సంఘాల నాయకులు...





హనుమకొండ జిల్లా జులై 7 నివాస్ న్యూస్ ప్రతినిధి:- హన్మకొండ హనుమాన్ డబ్బాల దగ్గర ఆఫీస్ లో వరంగల్ సిటీ లో ఉంటున్న పదోన్నతులు పొందిన, పదవి విరమణ పొందిన బంజారా ప్రముకులు గవర్నమెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియమికమైన భూక్య వెంకట్రామ్ నాయక్ ని మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నుండి అడిషనల్ డైరెక్టర్ గా ప్రమోషన్ పొందిన దరవత్ శరత్ నాయక్ ను, టీ ఎన్ జీ ఓ స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా ఎన్నికైన బి.రాము నాయక్ ను టీ ఎన్ జీ ఓ రాష్ట్ర ఈసీ నెంబర్ గా ఎన్నికైన లాల్ నాయక్ ను మరియు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికైన లునవత్ దాస్య నాయక్ ను కోర్ర ధరమ్ సింగ్, గ్రేటర్ మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ గా రిటైర్డ్ అయినందున మరియు బి. హరిలాల్, జిసిసి మేనేజర్ గా రిటైర్డ్ అయినందున మరియు డి. జగ్రామ్, జిసిసి సేల్స్ మెన్ గా రిటైర్డ్ అయినందున బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో వి ఎన్ నాయక్ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా ఆర్డిఓ డి.ఎస్ వెంకన్న నాయక్, ఎ .సి.పి నందిరాం నాయక్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోరిక జవహర్ లాల్ నాయక్, జై సింగ్ రాథోడ్, వాంకుడోత్ వీరన్న నాయక్, బానోత్ జవహర్ లాల్ నాయక్ , రామ్ చందర్ నాయక్ , తేజావత్ జవహర్ లాల్, కేయూ ప్రొఫెసర్ పోరిక రమేష్ నాయక్ , ఎస్సీ ఎస్టీ అట్లా సిటీ మెంబర్ ఎన్ .జవహర్ లాల్ , పాడియా గాంగు నాయక్, అడ్వకేట్ పోరిక సమ్మయ్య నాయక్, పోరిక ఉత్తంకుమార్ నాయక్, అడ్వకేట్ రాజు నాయక్, అడ్వకేట్ లావుడియా గోవర్ధన్, ఎస్టిఎసి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఏం. రమేష్ నాయక్ లావుడియా రాజు నాయక్ జర్నలిస్ట్ తదితరులు పాల్గొన్నారు

# చక్రిపురం సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షులుగా గడ్డల పాండు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా సోమసాని అశోక్ ఎన్నికయ్యారు......




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 07 నివాస్ న్యూస్ ప్రతినిధి:- చర్లపల్లి డివిజన్ శ్రీ చక్రిపురం కాలనీ లో లిఆదివారం 6-07-2025 నాడు జరిగిన శ్రీ చక్రిపురం సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షులుగా గడ్డల పాండు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా సోమసాని అశోక్ ఎన్నికయ్యారు.. ఉపాధ్యక్షులుగా కొండారెడ్డి, లాల్ సింగ్, లిసంయుక్త కార్యదర్శులుగా బి.భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, లికోశాధికారిగా జగన్మోహన్ రెడ్డి ఉప కోశాధికారిగా యాకయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీలుగాలి ఎం. చంద్ర రెడ్డి వి. బ్రహ్మచారి ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీ గడ్డల పాండు ముదిరాజ్ మాట్లాడుతూ కాలనీలో సమస్యల గురించి మరియు కాలనీ వాసులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి శాయశక్తుల కృషి చేస్తామని సమస్యల గురించి ఎప్పటికప్పుడు ప్రజా ప్రతినిధులకు అధికారులకు తెలియజేసి తద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తామని సంక్షేమ సంఘం సంబంధించిన విషయాలలో పారదర్శకంగా వ్యవహరిస్తామని అలాగే మమ్ములను గెలిపించిన కాలనీ వాసులకు మరియు కాలనీ పెద్దలకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. నాకు ఓట్లు వేసి గెలిపించిన కాలనీ వాసులందరికీ రుణపడి ఉంటానని మరోసారి తెలియజేస్తున్నాను ఇట్లు...... గడ్డల పాండు ముదిరాజ్

# పేద పిల్లలకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణి -గొప్పమనసు చాటుకున్న నర్రా బిక్షపతి పటేల్



పటాన్ చేరు: జులై 7 (నివాస్ న్యూస్ ప్రతినిధి) పటాన్ చేరు సీనియర్ కార్మిక నాయకులు నర్రా బిక్షపతి పటేల్ పేద పిల్లల పట్ల తన గొప్ప మనసు చాటుకున్నారు. నూతన విద్య సంవత్సరంలో పుస్తకాల కొనుగోలుకు తల్లితండ్రులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకుని పేద పిల్లలకు ఉచిత నోట్ పుస్తకాలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా నర్రా బిక్షపతి పటేల్ మాట్లాడుతూ తనకు చిన్న పిల్లలు అంటే చాలా ఇష్టం అని, ప్రతి రోజునేను బయటకు వెళ్లే ముందు ఎంతో ఆప్యాయంగా పలకరిస్తారని అందరు పేదలు కావడంతో నోట్ పుస్తకాల పంపిణి చేసానని, ప్రతి సంవత్సరం చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాయికోటి భోజయ్య,జిత్తయ్య,లక్కదొడ్డి బుచ్చయ్య,నర్ర సుధాకర్, ఎం.డి కరీం,ఎం.డి సర్ఫ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టరు (102) దరఖాస్తులు స్వీకరించారు....





మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా జులై,07 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టరు (102) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు రాధికగుప్తా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, వివిధశాఖల జిల్లాఅధికారులు, తదితరులు పాల్గొన్నారు....

# రాంపల్లి చౌరస్తా యన్నంపేట్ రోడ్డు పనులలో ప్రభుత్వం కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో తరచూ రోడ్డు ప్రమాదాలతో అమాయకుల ప్రాణాలు గాల్లో.....








మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 07 నివాస్ న్యూస్ ప్రతినిధి:-నాగారం మున్సిపాలిటీ సత్యనారాయణ కాలనీ నియర్ జుడియో వద్ద రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలు మృతుడు నారపల్లి వాసి.. ఈ రోడ్డు మొత్తం పూర్తి అయ్యేసరికి ఇంకా ఎంతమంది ప్రాణాలు బలిగొంటారో ఈ ప్రభుత్వం మరియు కాంట్రాక్టర్లు.. ఇప్పటికే సంవత్సరం గడిచింది బహుశా ఇప్పటివరకు 5 మంది దాకా ప్రాణాలు విడిచారు.. రోడ్డు తవ్వుతున్నారు.. కంకర వేసి వదిలేస్తున్నారు.. పెద్ద వాహనాలు ఆ కంకర పై నుండి వెళ్ళేసరికి అవి మధ్యలో వచ్చి ద్విచక్ర వాహనాలకు తగిలి కిందపడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు... ఈ రోడ్డు పెద్దగా చేసుడేమో గాని, వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు.. ఆ డస్ట్ శరీరంలోకి పోయి ఆస్పత్రుల పాలు అవుతున్నారు.. ఆ కంకర వల్ల వాహనాలు పాడైపోతున్నాయి... ఆ డస్ట్ వల్ల వ్యాపారాలు మొత్తం దెబ్బతిన్నాయి.. కనీసం ఒక దగ్గర కంప్లీట్ చేసి ఇంకొక దగ్గర మొదలు పెట్టకుండా ఈ కొన నాగారం నుండి ఆ కొన ఎంనంపేట దాకా త్రవ్వి కంకర వేసి వదిలిపెట్టారు.. దీనిపైన ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి. లేదంటే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. గ్రామస్తులు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు....

# ఓ యువత రేపటి భవిష్యత్తు నిర్మాతలై వెలుగుదాం

## తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం.



నివాస్ న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా .పట్టణాలకు పట్టుకొమ్మలు పల్లెలే అని నాడు జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు శాంతి సహనం ఓర్పు అనే అంశాలతో అద్భుతమైన విజయానికి చేరిన ఘనత గాంధీజీ ది ప్రపంచమంతా అల్లాడిపోతున్న ఎందరెందరో రాజకీయ నాయకులు మారుతున్న ఎక్కడ ఉన్న గ్రామాలు అక్కడే ఉన్నాయి ఎందుకు ఇలా ఇంకా వెనుకబడి ఉన్నాయి లేదు లేదు వెనక పడేయబడుతున్నయి కారణం ఎంతో మంది పెద్ద పెద్ద గొప్ప చదువులు చదివి ఉద్యోగాలు రాక ఉస్మానియా యూనివర్సిటీలో పాలమూరు యూనివర్సిటీలో కాకతీయ యూనివర్సిటీలో కళ బోల్లి కబుర్లు చెబుతూ కాలక్షేపం చేయకండి రేపటి భవిష్యత్తుకై వెలిగే ఉజ్వల కాంతిరేకలై ప్రజ్వలించండి రేపటి స్థానిక ఎలక్షన్లలో చదువుకున్న ప్రతి యువకుడు ప్రతి యువతి పోటీ చేసి గెలవండి ఉద్యోగాల కోసం చదువుతున్న మీకు ఉద్యోగాలు రావు ఏమి చదవకున్నా లిఏలి ముద్ర గాళ్ళకు ఉద్యోగాలు వస్తున్నాయంటే మీరు ఇక్కడ పడే నోటిఫికేషన్ కు దూరంగా ఉంటున్నారు కాబట్టి ఆ నోటిఫికేషన్ ఏమంటే స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామాల రూపురేఖల స్వరూపాన్ని మార్చాలంటే విద్యనభ్యసించిన యువతనే రేపటి ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలి యువత చేతుల్లోనే భవిష్యత్తు ఉంది అని ఎంతోమంది గొప్ప గొప్ప నాయకుల మాటలు నిజం చేద్దాం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న అన్ని గ్రామాల్లో ఉన్న యువత ఒక్కసారి ఆలోచించండి చదువుకున్న ప్రతి ఒక్కరు మీ గ్రామానికి మీరే కంకణ బద్ధులై మీ గ్రామం యొక్క స్వరూపాన్ని మీ విశ్వరూపంతో మార్చి పడేయండి ఏమీ తెలియని వెధవలకు అవకాశం ఇంకెన్నాళ్లు ఇద్దాం అన్ని తెలిసిన మనం ఎందుకు దూరం ఉంటున్నామో అర్థం కావట్లేదు భయపడకండి ఎలక్షన్ అంటే డబ్బుంటేనే గెలుస్తాం అని అనుకోవడం పొరపాటు ఓడిపోయిన సరే ఎదుటివాడు పోటీ చేయాలంటే భయపడే విధంగా తయారవుదాం బాధ్యతతో ముందుకు సాగుదాం భవిష్యత్తులో యువతదే సామ్రాజ్యం అని నిరూపిద్దాం గ్రామం అభివృద్ధి చెందాలంటే తెలివైన వాడిని విలువైన వారిని విలువ ఇచ్చేవాడిని గ్రామానికి విలువ తెచ్చేవాడిని ఎన్నుకోవాలి క్వాటర్ కు అమ్ముడుపోయే కంత్రి నా కొడుకులకు అవకాశం ఇవ్వకండి ఒక్కసారి ఆలోచించండి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాల చరిత్రలో ఇంకా వెనుకబాటు తనముందంటే కారణం చదువుకున్న వారు దూరంగా ఉండటం ఎలక్షన్లో పోటీ చేద్దాం యువత వైపే అడిగేద్దాం ఒక్క అవకాశం మీతో ప్రారంభించండి మనపై పోటీ చేయడానికి భయపడే విధంగా భవిష్యత్తును నిర్మిస్తామని గ్రామ ప్రజలకు తెలియ చెబుదాం. జైహింద్ జై భారత్ జై తెలంగాణ వ్యాసకర్త.రామలింగం తెలంగాణ ఉద్యమకారుడు మక్తల్ నియోజకవర్గం నియోజకవర్గం

# రొట్టెల పండగకు పోటెత్తిన జనం

నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు నగరంలో జరుగుతున్న రొట్టెల పండగకు జనం పోటెత్తారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన, మతసామరస్యానికి ప్రతీకంగా నిల్చిన ఈ పండగకు సోమవారం గంధమహోత్సవం కావడంతో భారీగా తరలొచ్చారు. ఏదారి చూసినా బారాషాహీద్ దర్గా వైపే వెళ్లింది. దీంతో, స్వర్ణాల చెరువు జనంతో నిండిపోయింది. సాయంత్రం నాలుగు గంటలకు బారాషాహీద్ దర్గాకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వచ్చారు. ముస్లిం పెద్దలు స్వాగతం పలికి ఆయనను సంప్రదాయ దుస్తులతో సత్కరించారు. దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల అనంతరం అక్కడి నుంచి స్వర్ణాల చెరువుకు లోకేష్ వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరోగ్యం బాగుండాలంటూ ఆరోగ్య రొట్టె పట్టుకున్నారు. లోకేష్ వెంట మంత్రి ఫరూక్, పి.నారాయణ, ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.

ఆధునీకరించిన విఆర్ పాఠశాలను ప్రారంభించిన లోకేష్

అంతకు ముందు నెల్లూరు నగరంలో ఆధునీకరించిన విఆర్ పాఠశాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. మంత్రి పి.నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి పాఠశాల మొత్తం కలియదిరిగారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆప్యాయంగా పలకరించారు. డిజిటల్ తరగతి గదులు, వసతులు, పాఠశాల గ్రౌండ్ చూసి ఆశ్చర్యపోయారు.

# బాలిక అదృశ్యం.. పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన

వేంపల్లె : వైఎస్ఆర్ కడప జిల్లా వేంపల్లె పంచాయతీ పరిధిలోని పక్కిర్‌పల్లెకు చెందిన బాలిక అదృశ్యమైంది. దీంతో, బాలిక ఆచూకీ కనుగొనాలని కోరుతూ గ్రామస్తులు, బంధువులు, కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. దీంతో, అనుమానిత ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలిక కుటుంబసభ్యుల కథనం ప్రకారం% పక్కిర్‌పల్లెకు చెందిన భార్యాభర్తలు గొర్రెలను మేపుకొని జీవనం సాగిస్తోంది. వారికి 18 ఏళ్ల బాలిక ఉంది. భార్యాభర్తలు సొంత పనిపై బయటకు వెళ్లారు. దీంతో, వారి కుమార్తె చింతలమడుగుపల్లె సమీపంలోని బట్లలకోనకు గొర్రెలను మేత కోసం తీసుకెళ్లింది. అయితే, సాయంత్రం ఐదు గంటలైనా ఆ బాలిక తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు గుట్టల ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోయింది. దీంతో, పోలీసులకు సమాచారం ఇచ్చారు. సిఐ నరసింహులు, సిబ్బందితోపాటు బాలిక తల్లిదండ్రులు, బంధువులు చుట్టుపక్కల ప్రాంతాల్లోని కొండల్లో గాలించారు. గొర్రెలు కనిపించాయిగానీ బాలిక కనిపించలేదు. మద్యం తాగుతూ అదే ప్రాంతంలో చింతలమడుగుపల్లెకు చెందిన ముగ్గురు యువకులు కనిపించడంతో బాలిక తల్లిదండ్రులకు అనుమానం వచ్చింది.

# సర్వే కాలనీలో రోడ్డు సమస్య

## పక్కా భూమి డెవలప్‌మెంట్‌లో మోసపూరిత ప్రయత్నాలు - స్థానికుల ఆందోళన



**సంగారెడ్డి,జూలై 07, నివాస్ న్యూస్....**

సంగారెడ్డి పట్టణంలోని 33వ వార్డులోని సర్వే కాలనీ వాసులు రోడ్డు సమస్యతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికీ కాలనీలో ఉన్న ఏకైక రహదారి కేవలం 10 అడుగుల వెడల్పు మాత్రమే ఉండగా, కొత్తగా ప్రైవేట్ భూదారులు ప్లాట్లుగా అభివృద్ధి చేయబోయే భూమికి తూర్పు వైపు మార్గం లేకపోవడం స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. సర్వే కాలనీ పక్కనే ఉన్న సుమారు 1,200 గజాల పట్టా భూమిని కొందరు దళారులు ప్లాట్లుగా ముక్కలుగా చేసి అమ్మకానికి సిద్ధమవుతుండగా, తగిన రోడ్డు వెడల్పు లేకపోవడాన్ని గుర్తించిన స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వీరు తూర్పు వైపు రహదారి లేకుండా, సర్వే కాలనీకి చెందిన 10 అడుగుల రోడ్డు ద్వారానే చూపిస్తూ ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై సర్వే కాలనీ అధ్యక్షుడు స్పందిస్తూ, "ప్రస్తుత 10 అడుగుల రహదారి చట్టపరంగా సరిపోదు. కొత్త ప్లాట్ల అభివృద్ధికి కనీసం 25 అడుగుల రోడ్డు ఏర్పాటు చేయడం తప్పనిసరి. లేకపోతే ప్రజలు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుంది." అని హితవు పలికారు. ప్లాట్లు కొనుగోలు చేయాలనుకునే వారు ముందు రోడ్డు వెడల్పును పరిశీలించాలని సూచించారు. అధికారుల జోక్యంతో సమస్యను పరిష్కరించాలని, 20 అడుగుల రహదారి ఏర్పాటైన తర్వాతే సంబంధిత ప్లాట్లకు మున్సిపాలిటీ అనుమతులు ఇవ్వాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించాల్సిన సమయం ఇది పట్టణ అభివృద్ధిలో మౌలిక వసతుల ప్రాధాన్యత ఎంత కీలకమో ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది. రహదారుల లేని అభివృద్ధి అనేది భవిష్యత్తులో తలదిండి సమస్యలకు దారితీస్తుంది. కావున, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, భూసమస్య పరిష్కారానికి కట్టుబడి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

# రోజు రోజు కు బలోపేతం అవుతున్న జనసేన పార్టీ

**యువత ఆకర్షితులయ్యే విధంగా ముందుకు వెళ్తున్న జనసేన పార్టీ. జనసేన పార్టీ.డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్**



నివాస్. న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా మాగనూరు.మండలం నేరడుగం గ్రామం తెలంగాణ జనసేన పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు సోమవారం నేరేడగం గ్రామంలో స్థానిక యువకులు పవన్ కళ్యాణ్ ఆశయాలు నీతి నిజాయితీ నిబద్ధత ఆయన సేవాగుణం సమాజానికి మంచి చేయాలనే దృఢసంకల్పం నచ్చి పెద్ద ఎత్తున స్వచందంగా ఈ రోజు జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్ అధ్వర్యంలో వారిని పార్టీలోకి ఆహ్వానించారు పార్టీ లో చేరినవారు పి నర్సిములు,బసవరాజ్,తమ్మప్ప, సిద్ధు,ఆనంద్,శ్రీకాంత్, నరేష్,తాయప్ప,పి నరేష్,ఎం నాగరాజ్,ఎం గణేష్ మరియు బి మల్లేష్ తదితరులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి డాక్టర్ మణికంఠ గౌడ్ సాదరంగా ఆహ్వానించారు అనంతరం డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ జనసేన పార్టీ తెలంగాణలో కూడా శరవేగంగా పుంజుకొంటుంటుంది ముందు తెలంగాణలోనే జనసేన పార్టీ 2014 లో పురుడుపోసుకుంది జనసేనపార్టీ ఆంధ్ర వరకే పరిమితం కాదు ఈ రోజు తెలంగాణలో కూడా బలంగా ముందుకు వెళ్తుంది రాష్ట్రవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ అభిమానులు మెగా అభిమానులు విద్యావంతులు యువకులు మహిళలు పార్టీ లకు అతీతంగా యువత పెద్ద ఎత్తున జనసేన పార్టీ వైపు చూస్తుంది జనసేనపార్టీ ఒక సరికొత్త రాజకీయ నాయకులను తయారుచేస్తుంది ఒక నీతి నిజాయితీ దేశ సేవ, ఎక్కడ సమస్య ఉన్న స్పందించి సహాయం చేసే మంచి మనసున్న ఒక గొప్ప దేశభక్తుడు మా పవన్ కళ్యాణ్ అన్న ,కావున ఈ రోజు జనసేనపార్టీ లో చేరి అన్న అడుగుజాడల్లో నడవడం మాకెంతో గర్వకారణం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు గౌడి బాల్ రెడ్డి టేకులపల్లి భీమేష్ టేకులపల్లి అంజప్ప ఎడివెల్లి శివప్రసాద్ కుమ్మరి పరుశురాం ఉజ్జెల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై సమీక్ష -కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు: జులై 7 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

ఈరోజు రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్యులు శ్రీ వివేక్ వెంకటస్వామి ని, టీజీఐఐసీ చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి ని కలిసి పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై సమీక్షలో పాల్గొన్న పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్.

# పాఠశాల అభివృద్ధికి ఆనిస కృషి చేస్తున్న ఉపాధ్యాయులు

**వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన టీచర్స్ మరియు విద్యార్థులు**

**మొక్కలే మానవాళికి జీవనాధారం: రాజారావు, బిక్కు**



**నివాస్ న్యూస్ సుజాత నగర్**

వనమహోత్సవంలో భాగంగా సుజాత నగర్ మండలం సర్వారం గ్రామ పంచాయతీ ఎంపిపిఎస్ గోప తండాలో ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్ విద్యార్థులు కలసి మొక్కలు నాటారు.బాల్యం నుంచే విద్యార్థులకు మొక్కల పెంపకం పై అవగాహన కల్పించడం అభినందనీయం. ఈ సందర్భంగా హెచ్ ఎం రాజారావు మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని,పాఠశాలలో గతంలో కంటే ఈ అకడమిక్ ఇయర్ లో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగిందని అన్నారు. మొక్కలు మానవాళికి ఎంతో దోహదపడతాయని అన్నారు.అదేవిధంగా ఉపాధ్యాయుడు బిక్కు మాట్లాడుతూ.. పిల్లలకు తోట పెంపకం పై అవగాహన కల్పిస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్,ఆయాలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# కన్న తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడం కోసం అభాగ్యులకు అనార్థులకు అన్నదానం.

**దామెర్ల ఉషా రాణి రెబ్బా సత్యనారాయణ దంపతుల జ్ఞాపకార్థం మహా అన్నదానం**



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

బిడ్డలకే కాకుండా ప్రతి అడుగులో విద్యార్థి లోకానికి మార్గనిర్దేశం చేస్తూనే...అంకితభావంతో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎనలేని సేవలు అందించి యువ మనస్సులను జ్ఞానం,దయ మరియు నిబద్ధతతో కూడిన క్రమశిక్షణతో భావి భారత పౌరులను నవ సమాజ నిర్మాణం కోసం తయారు చేశారు దామెర్ల ఉషా రాణి రెబ్బా సత్యనారాయణ దంపతులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ఐక్య తల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో రెబ్బా స్ఫూర్తి విహాన మహా అన్నదానం చేశారు. జీవితాంతం ప్రేమ,శ్రద్ధ మరియు త్యాగం గౌరవించడానికి దామెర్ల ఉషా రాణి,రెబ్బా సత్యనారాయణ దంపతుల వారి కుమార్తె హృదయం అభాగ్యులకు అర్నార్థులకు,యాచకులకు అన్నదానం చేయడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.ప్రేమ మరియు కృతజ్ఞతతో,రెబ్బా స్ఫూర్తి విహాన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ వినయపూర్వకమైన కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలిపారు. కన్నతల్లి తండ్రులను చూడని ఈ రోజుల్లో తల్లిదండ్రుల ప్రేమను హృదయాల్లో ఉంచుకొని స్వర్గస్తులైనా వారి జ్ఞాపకార్థం అభాగ్యులకు అర్నార్థులకు అన్నదానం చేయడం అందరికీ ఆదర్శంగా స్ఫూర్తి విహాన నిలుస్తున్నారు.ఆమె సేవ గుణం పట్ల ఐక్య తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారుతి రత్నాకర్, జిల్లా అధ్యక్షుడు బాలు నాయక్, గుండాల మండలం శ్రీ వివేకవర్ధిని కాలేజ్ ప్రిన్సిపాల్ వర లక్ష్మీ అండ్ డైరెక్టర్ అభినందించారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి వాకిటి శ్రీహరి

**నటుడు ఫిష్ వెంకట్ (బిసి) ను బతికించుకుంటాం... చికిత్స కోసం అయ్యే హాస్పిటల్ ఖర్చులు ప్రభుత్వం భరిస్తుంది. మంత్రి వాకిటి శ్రీహరి**



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 07**

నటుడు ఫిష్ వెంకట్ ను మత్స్య శాఖ, క్రీడలు, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదివారం పరామర్శించారు. మంత్రి వెంట ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి కూడా ఉన్నారు. మంత్రి శ్రీహరి నటుడు ఫిష్ వెంకట్ కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేశారు చికిత్సకు పూర్తి అయ్యే డబ్బు ప్రభుత్వం భరిస్తుందని హామీ ఇచ్చారు.

# జులై 9న జాతీయ ఉద్యోగ కార్మికుల సమ్మెను విజయవంతం చేద్దాం సిఐటియు. జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు.

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం.మాగనూర్ మండలం.కార్మికులకు నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్ లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను రక్షించాలని కోరుతూ జులై 9 దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరగనున్నదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు అన్నారు సోమవారం రోజు ఎంఈఓ మురలీధర్ రెడ్డి కి మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు . ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు మధ్యాహ్న బోజన కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని ఉద్యోగ భద్రత పిఎఫ్ ఈఎస్ఐ ఈ చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సమ్మెలో మాగనూరు మండలం మధ్యాహ్న భోజన కార్మికులు క్షేత్రస్థాయికులు పాల్గొంటున్నారని తెలిపారు . కార్మికులకు నష్టం కలిగించే విధానాలను పాలకులు




వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు ప్రమీల సంతోషి గౌసియా నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కీసర మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్ అర్ పీ ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా...





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 07 నివాస్ న్యూస్ ప్రతినిధి:-మండల అధ్యక్షులు మంచాల మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు అలాగే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న గారి జన్మదిన వేడుకలు గణంగా కేకు స్వీట్ల తో సంతోషంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ, మండల ఇంచార్జ్ ఎనూతల నాగేష్ మాదిగ మాట్లాడుతూ అన్ని గ్రామల కమిటీల ఏర్పాటు చేసుకొని త్వరలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న గారికి సన్మాన సభ ను గణంగా నిర్వహిద్దమని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కీసర మండల ఎమ్మార్పిఎస్ కమిటి ఉపాధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ, కంచెమిది సంతోష్ మాదిగ,ల తుడుం బాలరాజు మాదిగ, కార్యవర్గ సభ్యులు కానుకుంట శ్యామ్ కుమార్ మాదిగ, బంటు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పిస్ మాజీ అధ్యక్షులు బక్కని కుమార్ మాదిగ, అధికార ప్రతినిధులు శీలం మల్లేష్ మాదిగ, గంగి ఆంజనేయులు మాదిగ మరియు మాజీ ఎంపీపీ రామారం సుజాత మాదిగ మాజీ ఎంపిటిసి మంచాల పెంటయ్య మాదిగ, మాజీ ఎంపిటిసి మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ మాదిగ, చినింగని ఆనంద్ రావ్ మాదిగ,మంకీ రాజు మాదిగ, చినింగని బాల్ రాజ్ మాదిగ, ఎర్ర సాయిలు మాదిగ, రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు బందెల పరమేష్ మాదిగ, కీసర గ్రామశాఖ అధ్యక్షులు కుంటోళ్ల విజయ్ కుమార్ మాదిగ, చీర్యాల గ్రామశాఖ అధ్యక్షులు బండారి నర్సింగ్ రావ్ మాదిగ, బోడ వెంకటేష్ మాదిగ, ఉపాధ్యక్షులు మీసాల భాస్కర్ మాదిగా, ఆర్గనైసింగ్ సెక్రటరీ పొడువల్ల రవి కుమార్ మాదిగ, పొడువల్ల ఈశ్వర్ మాదిగ, నీరుడి మధుబాబు మాదిగ, మీసాల శ్రీశైలం మాదిగ, మంచాల రాహుల్ కృష్ణ మాదిగ, మల్లగాళ్ల శ్రీనివాస్ మాదిగ, ముక్క కుమార్ మాదిగ గరుగుల శివ మాదిగ గంగి ప్రభాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.....

# చిన్నమ్మే చంపింది చీరకు రక్తం అంటిందని పంజాబీ డ్రెస్ మార్చుకుని కోరుట్ల చిన్నారి హత్య కేసులో వీడిన మిస్టరీ.

**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ జులై 7**

కోరుట్ల జగిత్యాల జిల్లా కోరుట్లలో దారుణ హత్యకు గురైన ఆకుల హితీక్ష అనే చిన్నారిని ఆ పాప చిన్నమ్మ మమతనే గొంతు కోసి హత్య చేసిందని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. చిన్నారి హితీక్ష కుటుంబానికి దక్కుతున్న గౌరవం తమకు దక్కడం లేదని ఈ ఘాతుకానికి మమత ఒడిగట్టినట్టు తెలిసింది. కుటుంబంలో గౌరవం దక్కడం లేదని మమత పగ పెంచుకుంది. హితీక్ష తల్లిదండ్రులపై కోపంతోనే పాపను పొట్టనపెట్టుకుంది. హితీక్ష దారుణ హత్య తర్వాత అనుమానంతో పాప చిన్నమ్మ మమతను పోలీసులు అదుపులోకి తీసుకుని సుదీర్ఘంగా విచారించారు. హితీక్ష హత్య తర్వాత మమత కట్టుకున్న చీరను మార్చుకుని పంజాబీ డ్రెస్స్ వేసుకున్నట్లు సీసీ పుటేజీ ఆధారంగా పోలీసులు గుర్తించారు. హత్య జరిగిన ఇంటి నుంచి ఓ కవర్ పట్టుకుని బయటకు వస్తున్న దృశ్యాలను పోలీసులు సీసీ కెమెరా ద్వారా గుర్తించారు. హత్యకు ఉపయోగించిన ఆయుధం(కత్తి), హత్య సమయంలో ధరించిన రక్తం మరకలు అంటిన చీరను పోలీసులు ఇవాళ (సోమవారం) స్వాధీనం చేసుకున్నారు. ఎట్టకేలకు తను చేసిన నేరాన్ని మమత ఒప్పుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. హత్య తర్వాత ప్యాసింజర్ ఆటోలో సంఘటన స్థలం నుంచి కిలోమీటర్ వరకు వెళ్లి... జాతీయ రహదారి ఎడమ పక్కన గల జివిస్




గార్డెన్ సమీపంలోని ఓ వీధిలో హత్యకు ఉపయోగించిన కత్తి, మరో ఆయుధంతో పాటు, మర్డర్ సమయంలో రక్తపు మరకలు అంటిన చీరను పడేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇవాళ (సోమవారం) నిందితురాలిని ఆ స్థలానికి తీసుకెళ్లి హత్యకు ఉపయోగించిన కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే నిందితురాలు మమతకు ఇద్దరు కూతుళు .. తల్లి పోలీసు స్టేషన్?కు వెళ్లడంతో తాత, పెద్దనాన్న(హితీక్ష తండ్రి), బంధువులు ఆ పిల్లలను చేరదీశారు. భార్య హత్య కేసులో ఉన్నట్లు తెలియడంతో మమత భర్త లక్ష్మణ్ సౌదీలోనే ఉండిపోయాడు. దీంతో.. తండ్రి సౌదీలో, తల్లి పోలీసుల అదుపులో ఉండటంతో.. ఇద్దరు చిన్నారుల పరిస్థితిపై స్థానికుల్లో సానుభూతి వ్యక్తమైంది.

# అంగన్వాడీల్లో 6,399 టీచర్, 7,837 హెల్పర్ పోస్టులు - త్వరలోనే నోటిఫికేషన్!

**హైదర్ బాద్ నివాస్ న్యూస్ జూలై 7**

తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లో దాదాపు 20 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి టీచర్లు, హెల్పర్లు లేకపోవడంతో కొన్నిచోట్ల రోజువారీ నిర్వహణ, పూర్వ ప్రాథమిక విద్యా బోధన, పోషకాహారం అందించడం కష్టంగా మారుతోంది పక్కా భవనాలు, సిబ్బంది లేకపోవడంతో ఏజెన్సీలు, ఇతర ప్రాంతాల్లో కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణ కష్టతరంగా మారుతోంది 65 ఏళ్లు నిండిన వారిని ఉద్యోగ విరమణ చేయిస్తున్న ప్రభుత్వం, వాటిని భర్తీ చేయకపోవడంతో ఖాళీల సంఖ్య పెరుగుతోంది దీంతో ప్రభుత్వం ఈ పరిస్థితిని అధిగమించేందుకు అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించింది మొత్తం 14,236 పోస్టులకు శిశు సంక్షేమ శాఖ ఆమోదం తెలిపింది కానీ నోటిఫికేషన్ల జారీకి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి రెండు రోజుల క్రితం దీనిపై సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు త్వరగా పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. మొత్తం ఖాళీల్లో 6,399 టీచర్, 7,837 హెల్పర్ పోస్టులు ఉన్నాయి తెలంగాణలో 35,700 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఒక్కో కేంద్రంలో టీచర్‌తో పాటు హెల్పర్ తప్పనిసరిగా ఉండాలి. గతంలో ఈ పోస్టులకు ఎంపికైన వారిలో పలువురు రిజైన్ చేయడం, ఇప్పటికే పని చేస్తున్న వారికి సూపర్ వైజర్లుగా పదోన్నతులు రావడంతో సిబ్బంది కొరత ఏర్పడింది 65 ఏళ్లు నిండిన టీచర్లు, సహాయకులు ఉద్యోగ విరమణ చేశారు వారి సంఖ్య దాదాపు 7 వేలుగా ఉంది. ఖాళీలు ఎక్కువగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నాయి. అక్కడి కేంద్రాల్లో స్థానిక ఆదివాసీలు, గిరిజనుల్ని నియమించి, వారితోనే




పూర్వ ప్రాథమిక విద్యను మాతృభాషలో అందించాలని సర్కార్ భావిస్తోంది. ఈ మేరకు నియామకాలు చేపట్టేందుకు సాంకేతిక అడ్డంకులు ఎదురవుతున్నాయి

ఇతర రాష్ట్రాల్లో పరిశీలించి:

గతంలో ఏజెన్సీ ప్రాంతాల్లోని ఉద్యోగాల్లో స్థానిక ఆదివాసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు ఉండేవి. ఈ రిజర్వేషన్ల జీవోను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వీలుగా ఎలా ముందుకు వెళ్లాలని సంబంధిత శాఖ సమాలోచనలు చేస్తోంది సాధారణ ఉద్యోగ ప్రకటన కింద నోటిఫికేషన్ ఇస్తే మాతృభాషలో విద్యాబోధన కష్టమవుతుందని అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో నోటిఫికేషన్ లో సంబంధిత భాషలు తెలిసి ఉండాలన్న నిబంధన చేర్చితే ఎలా ఉంటుంది అన్న విషయాన్ని పరిశీలిస్తోంది ఇతర రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో నియామకాలు ఏవిధంగా చేపడుతున్నారో అధ్యయనం చేసి వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని శిశు సంక్షేమశాఖ అధికారులను ఆ శాఖ మంత్రి ఆదేశించారు అధ్యయన నివేదిక అనంతరం ఉద్యోగ ప్రకటనలపై ముందుకు వెళ్లనుంది

# భారత రక్షణ రంగంలో అద్భుత ప్రగతి

## పాకిస్థాన్, చైనా,టర్కీ, అమెరికాలకు కృతజ్ఞతలు?
## భారతదేశ రక్షణ వ్యవస్థలు ప్రపంచ మార్కెట్లో ఇప్పుడు హాట్ కేకుల్లా

**డిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ జూలై 7**

అమ్ముడవుతున్నాయి. ఒకప్పుడు ఆయుధాలను అత్యధికంగా దిగుమతి చేసుకునే దేశంగా ఉన్న భారత్, ఇప్పుడు అగ్రశ్రేణి ఎగుమతిదారుగా మారింది. గత దశాబ్ద కాలంలో భారత రక్షణ ఎగుమతులు ఏకంగా 34 రెట్లు పెరిగాయంటే ఆశ్చర్యం కలగకమానదు. దీని వెనుక ప్రధాని మోడీ విదేశీ పర్యటనలు, పాకిస్థాన్ కవ్వింపులు, చైనా దూకుడు, అమెరికా విధానాలు కీలక పాత్ర పోషించాయి.

పాకిస్థాన్ కవ్వింపులు: ఒక పరీక్షా వేదిక

పాకిస్థాన్ నుంచి నిరంతరంగా ఎదురైన డ్రోన్, ఉగ్రవాద బెదిరింపులు భారత్ కు ఒక పరీక్షా వేదికగా మారాయి. ఈ సవాళ్లను ఎదుర్కొనే క్రమంలోనే "ఆపరేషన్ సింధూర్" పేరుతో భారత్ తన "మేడ్-ఇన్-ఇండియా" ఆయుధ సంపత్తిని ప్రపంచానికి చాటింది.

ఈ ఆపరేషన్‌లో ఆకాష్ %బూావీ, ఐ%4 యాంటీ-డ్రోన్ సిస్టమ్, లోయిటరింగ్ మ్యునిషన్స్, భారతీయ కమాండ్ అండ్ కంట్రోల్ వంటి స్వదేశీ ఆయుధాలు తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నాయి.

ఇవి కేవలం ల్యాబ్‌లో తయారుచేసిన నమూనాలు కావు, యుద్ధ క్షేత్రంలో పరీక్షించి, నిరూపితమైన ఆయుధాలని ప్రపంచం గుర్తించింది. ఇదే భారత రక్షణ ఉత్పత్తులకు విశ్వసనీయతను పెంచింది.

వియత్నాం, ఆర్మేనియా, బ్రెజిల్, ఈజిప్ట్, ఫిలిప్పీన్స్, నైజీరియా వంటి దేశాలు భారత్ తో రక్షణ కొనుగోళ్ల కోసం సంప్రదింపులు మొదలుపెట్టాయి.

చైనా పాత్రదూకుడుతో ప్రగతి

చైనా కూడా భారత్ రక్షణ రంగానికి పరోక్షంగా సహాయపడింది. "ఆపరేషన్ సింధూర్"లో చైనా వ్యవస్థలపై భారత్ తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంది.

ఐదేళ్ల క్రితం భారత్ రక్షణ వ్యవస్థల అభివృద్ధికి భారీగా నిధులు వెచ్చించడం ప్రారంభించింది. గాల్వాన్ ఘటన (2020) తర్వాత చైనా దూకుడు భారత్ సైనిక ఆధునీకరణను వేగవంతం చేసింది.

అంతేకాకుండా,

చైనా రక్షణ వ్యవస్థలకు తక్కువ జీవితకాలం, కష్టతరమైన నిర్వహణ వంటి సమస్యలు ఉన్నాయి. ఇండోనేషియా, బంగ్లాదేశ్ వంటి దేశాలు చైనా ఆయుధాల నిర్వహణలో ఇబ్బందులు పడుతున్నాయి.

దీనికి విరుద్ధంగా, భారత్ టెక్నాలజీ బదిలీ, ఉమ్మడి ఉత్పత్తి వంటి ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తోంది.

అమెరికా సహకారం: నూతన అవకాశాలు

విచిత్రంగా, అమెరికా కూడా భారత్ రక్షణ రంగానికి రెండు విధాలుగా సహాయపడింది.

ఒకటి, ఉక్రెయిన్‌కు అధికంగా ఆయుధాలను సరఫరా చేయడం, రష్యాపై ఆంక్షలు విధించడం ద్వారా నమ్మకమైన, సరసమైన ఆయుధాల కోసం ప్రపంచ మార్కెట్‌లో ఒక శూన్యం ఏర్పడింది.

దీని ఫలితంగా వియత్నాం, ఈజిప్ట్, ఆఫ్రికన్ దేశాలు చౌకైన 155 మి.మీ. షెల్లులు, డ్రోన్‌ల కోసం భారత్ వైపు చూశాయి.

అంకెలు నిజం చెబుతాయి: అద్భుత వృద్ధి

సంఖ్యలు ఎప్పుడూ అబద్ధం చెప్పవు:

2013-14లో రక్షణ ఎగుమతులు: ?686 కోట్లు

2023-24లో రక్షణ ఎగుమతులు: ?21,083 కోట్లు

2024-25 (అంచనా): ?23,600ం కోట్లు




2029 నాటికి లక్ష్యం: ?50,000 కోట్లు

ఇది పదేళ్లలో 3,300% పైగా పెరుగుదల!

"ఆపరేషన్ సింధూర్" నిజంగా ఒక మలుపు. భారత ఆయుధాలు విజయవంతంగా పనిచేశాయి. వ్యవస్థలు సమన్వయంతో కదిలాయి. భారత రక్షణ రంగ పర్యావరణ వ్యవస్థకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించింది.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నట్లు, "ఆపరేషన్ సింధూర్ భారత్ ఏమి నిర్మించగలదో, ఎంత వేగంగా నిర్మించగలదో ప్రపంచానికి చూపింది."

ప్రధాని మోడీ పర్యటనలు: రక్షణ ఒప్పందాల కేంద్రం

దీని ఫలితంగా ప్రధాని మోడీ విదేశీ పర్యటనల్లో రక్షణ ఒప్పందాలు ప్రధాన ఎజెండాగా మారాయి. ఆయన ఇప్పుడు కొనుగోలుదారుగా కాకుండా, విక్రేతగా వ్యవహరిస్తున్నారు. మోడీ ఎక్కడికి వెళితే, అక్కడ రక్షణ ఒప్పందాలు అనుసరిస్తున్నాయి

వియత్నాం: బ్రహ్మోస్ క్షిపణి ఒప్పందం పరిశీలనలో ఉంది.

బ్రెజిల్: ఆకాష్ క్షిపణులు, నావికా పరికరాలపై చర్చలు జరుగుతున్నాయి.

ఆర్మేనియా: ఇప్పటికే భారతీయ రాకెట్ వ్యవస్థలను కొనుగోలు చేసింది.

ఆఫ్రికాఈ నిధులతో ఆయుధాల కొనుగోళ్లు.

కొత్త వ్యాపార నమూనా

భారత్ ఇప్పుడు ఒక కొత్త వ్యాపార నమూనాను అభివృద్ధి చేసింది:

సరిహద్దు సంక్షోభం (పాకిస్థాన్/చైనా): సమస్య తలెత్తుతుంది.

భారత్ ఆయుధాలను వేగంగా అభివృద్ధి చేస్తుంది: సమస్యకు తక్షణ పరిష్కారాలను తయారుచేస్తుంది.

ఆయుధాలు యుద్ధంలో విజయం సాధిస్తాయి: వాటి సామర్థ్యాన్ని నిరూపించుకుంటాయి.

మోడీ వాటిని విదేశాలలో ప్రచారం చేస్తారు ప్రపంచ దేశాలకు పరిచయం చేస్తారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలు ఆర్డర్ల కోసం క్యూ కడతాయికూడిన ఆయుధాల కోసం ఎదురుచూస్తాయి.

పాకిస్థాన్ శత్రుత్వం, చైనా దూకుడు, అమెరికా ఎగుమతులలో ఏర్పడిన ఖాళీలు, అలాగే సాంకేతికత పంచుకోవడంలో అమెరికా ఆంక్షలు, గోప్యత వంటి కారణాల వల్ల భారత్ ఒక రక్షణ కొనుగోలుదారుగా కాకుండా, ఒక బలమైన రక్షణ పోటీదారుగా ఎదిగింది. ఇప్పుడు ప్రధాని మోడీ ఎక్కడికి వెళ్లినా, "మేడ్-ఇన్-ఇండియా" క్షిపణులు, డ్రోన్‌లు, రాడార్‌లతో కూడిన రక్షణ ఒప్పందాలు ఆయన వెంట వెళ్తున్నాయి. భారత రక్షణ రంగం సాధించిన ఈ ప్రగతి గురించి మీ అభిప్రాయం ఏమిటి? ఇది భవిష్యత్తులో భారత్ కు ఎలా ఉపయోగపడుతుంది?

# చుక్క రమేష్ ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే.

**అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు.**
**మా నాయకులను కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం**
**ఇది ప్రజాస్వామ్యమా. లేక పోలీస్ రాజ్యాంగమా**
**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం దగ్గర శాంతియుత ప్రజా నిరసన**
**రాష్ట్రంలో ఇందిర ఎమర్జెన్సీ**
**ములుగులో సీతక్క ఎమర్జెన్స.**
**ములుగు జిల్లాల్లో ప్రజాస్వామ్యం జాడే లేదు**
**కాంగ్రెస్ నాయకుల వేధింపులకు ఇప్పటికే ముగ్గురు బలి**
**కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేస్తే అరెస్టులు చేయడం దురదృష్టకరం.**
**సిటీ పోలీస్ యాక్ట్ ప్రతిపక్షానికేనా**
**కాంగ్రెస్ నాయకులు ర్యాలీ తీసి బానసంచా కాలుస్తే యాక్టు వర్తించదా.**

**ములుగు నివాస్ న్యూస్ జులై 7**





చుక్క రమేష్ ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అని ములుగు నియోజకవర్గ ఇంచార్జి నాగజ్యోతి గారు ఆరోపించారు. ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ప్రజా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అనాలోచిత నిర్ణయాల వల్ల ముగ్గురు బలిదానం కావడం జరిగిందని దాంతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసుక దందాలు అవినీతి అక్రమాలు చేస్తున్నారని ప్రశ్నించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు , అదేవిధంగా తాడ్వాయి మండలంలోని ఆంధ్రజ్యోతి రిపోర్టర్ అనర్హులకు ఇండ్లు ఇచ్చారని వార్త రాసిన జర్నలిస్టుపై భౌతిక దాడి చేయడం జరిగింది అన్నారు, ప్రశ్నించిన యువకుల మీద కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, సోషల్ మీడియా వారియర్స్ మీద వేదింపులకు గురి చేస్తున్నారని, ఆమె తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే 70 పైగా కేసులు కాంగ్రెస్ నాయకులు చేపించారని ఆమె ఆరోపించారు, ఎటునాగారం మండలంలోని రోయ్యూరు గ్రామంలో గిరిజనులపై ఫారెస్ట్ అధికారులు మరియు పోలీసులు దాడులు చేసి వారి గుడిసెలను దగ్ధం చేయడం వంటివి జిల్లాలలో జరుగుతున్నాయని ఆమె అన్నారు, అసలు ములుగు జిల్లాలలో ప్రజాస్వామ్యం బతికే ఉందా లేదా తెలియడం లేదని అన్నారు, అదేవిధంగా చనిపోయిన చుక్క రమేష్ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు పక్క ఇల్లు మరియు 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు విషయంలో అవకతవకలు జరిగాయని ప్రశ్నించిన యువకుడు చుక్క రమేష్ ను కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు గురిచేసి తప్పుడు కేసులు నమోదు చేస్తామని ఇబ్బంది చేసినందుకుగాను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన ఆరోపించాడు. మనస్థాపంతో చనిపోతున్నా అని సూసైడ్ నోట్ రాసి మరి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని అన్నారు. కొందరి కాంగ్రెస్ నాయకుల పేర్లు రాసి చనిపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు, అదేవిధంగా ములుగు జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అవినీతి అక్రమాల పెరిగిపోయాయని, ప్రశ్నించిన వ్యక్తుల మీద దాడులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు కూడా లేదా. ఇది అసలు ప్రజాస్వామ్యమా లేదా పోలీస్ రాజ్య మా... ములుగు జిల్లాలలో అవినీతి అక్రమాల గురించి ప్రశ్నిస్తున్నందుకు మానాయకులను, కార్యకర్తలను అరెస్టు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నాం.. మాజీ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలను గాలికి వదిలేసి కాంగ్రెస్ నాయకుల కు ప్రైవేట్ సైన్యం లాగా పోలీసు వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. ములుగు జిల్లాలలో 11 మండలాల్లో మా నాయకులను కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడం బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవంగా ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సకినాల భవాని, గై రుద్రమదేవి అశోక్, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, వేములపల్లి బిక్షపతి, సానికొమ్ము రమేష్ రెడ్డి, మల్క రమేష్, లింగాల రమణారెడ్డి,జిల్లా నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు ,ప్రజాసంఘాలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ సంస్థను టార్గెట్ చేసిన బాబురేవంత్ ఓకేనా

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 7**



ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రల మధ్య పెట్టాల్సిన రాజకీయం పెడుతున్నారు. అంతే కాదు ఒకనాడు రేవంత్ రెడ్డి టీడీపీలో పనిచేశారు అన్న కారణంతో ఆయన చంద్రబాబు శిష్యుడు అని బీఆర్ ఎస్ నేతలు తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మరో వైపు చూస్తే తెలంగాణా కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డికి ఈ రకమైన ప్రచారం సవాల్ గా మారుతోంది. తనను తాను ఎప్పటికపుడు నిరూపించుకునే ప్రయత్నంలో ఆయన ఏపీ సీఎం చంద్రబాబు మీద గట్టిగానే విమర్శలు చేస్తున్నారు. అంతే కాదు పరిచయాలు సాన్నిహిత్యాలు వేరు రాష్ట్ర ప్రయోజనాలే తనకు అత్యంత ముఖ్యమని కూడా చెప్పుకుని వస్తున్నారు. ఇంకో విషయం ఏమిటి అంటే రేవంత్ రెడ్డి తాను చంద్రబాబు సహచరుడిని తప్ప గురువు శిష్యుల బంధం లేదని కూడా చెబుతున్నారు. ఇలాంటి మాటలు అనవద్దు అని కూడా ఖండితంగా చెబుతున్నారు. అయితే ఎంతలా ఆయన చెప్పినా బీఆర్ఎస్ మాత్రం ఏపీ సెంటిమెంట్ నే వ్యూహంగా చేసుకుని రేవంత్ రెడ్డి చంద్రబాబుల మధ్య బంధం ఉందని చెప్పేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలో చూస్తే కనుక ఏపీ నుంచి మరో కఠిన పరీక్ష రేవంత్ రెడ్డికి ఎదురు కాబోతోంది అన్న చర్చ నడుస్తోంది. తాజాగా చూస్తే ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణాలో కేంద్రీకృతం అయిన ఒక జాతీయ సంస్థను ఏపీకి తరలించాలని కేంద్రానికి లేఖ రాశారు. జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ ఎన్ఎఫ్డీబీ హైదరాబాద్ లో ఉంది. ఉమ్మడి ఏపీలో దీనిని ఏర్పాటు చేశారు. అయితే ఇపుడు దాని అవసరం తెలంగాణా కంటే ఏపీకే ఎక్కువగా ఉందని బాబు కేంద్రానికి రాసిన లేఖ చెప్పుకొచ్చారని అంటున్నారు. ఏపీలో ఏకంగా అతి పెద్ద తీర ప్రాంతం ఉందని గుర్తు చేస్తున్నారు. అంతే కాదు అక్వా ఉత్పత్తులలో ఏపీదే అగ్ర తాంబూలం అని చెబుతున్నారు. 19 వేల 420 కోట్ల రూపాయలతో దేశంలో ప్రముఖ స్థానంలో ఏపీ ఆక్వా ఉత్పత్తులు ఉన్నాయని బాబు చెబుతున్నారు. ఇక భౌగోళికంగా చూసినా సుదీర్ఘ తీరం రొయ్యల పరిశ్రమ ఉన్న ఏపీలోనే జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని బాబు కేంద్రానికి లేఖ రాశారని అంటున్నారు. నిజంగా బాబు కోరినది సమంజసమైనదే. ఏపీలోనే ఆక్వా పరిశ్రమ ఉంది. సముద్ర తీరం ఉన్న చోటనే మత్స్య అభివృద్ధి సంస్థ ఉండడం ఎంతో మేలు అని అంటున్నారు. కానీ హైదరాబాద్ లో లోకేట్ అయిన ఈ జాతీయ సంథను ఏపీకి తరలించాలి అంటే రాజకీయంగా ఏమైనా విమర్శలు ఎదురవుతాయా అన్నదే ఇపుడు చర్చగా ఉంది. నిజానికి చూస్తే అలా ఎవరూ అడ్డుకోకూడదు, కానీ ఇప్పటికే క్రిష్ణా రివర్ లో 65 టీఎంసీలను గురు దక్షిణగా రేవంత్ రెడ్డి ఏపీకి చెల్లించుకున్నారని ఆరోపిస్తున్న తెలంగాణావాదులు ఇపుడు ఒక జాతీయ సంస్థను ఏపీకి తరలిస్తోంది అని కూడా ప్రచారం చేస్తారా అన్న చర్చ కూడా సాగుతోంది. అయితే రాజకీయాలు వేరు అభివృద్ధి వేరు. రెండు రాష్ట్రాలు సోదర భావంతో పరస్పరం అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా కనుక ఆలోచిస్తే మాత్రం కచ్చితంగా ఏపీకి ఈ జాతీయ సంస్థను కేంద్రం అప్పగించాలి. దానికి ఎలాంటి ఇబ్బందులు అవాంతరాలూ లేకుండా ఉండాలని అంతా కోరుకుంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల నుండి ప్రవహించే మున్నేరు నీటిని.పరివాహక, సమీప ప్రాంతాలకు ఇవ్వకపోవడం అన్యాయం

**ఈ ప్రాంత నీటిని పాలేరు రిజర్వాయర్ కు తరలించే కుట్ర చేస్తున్న ఖమ్మం, సూర్యాపేట జిల్లా మంత్రులు.**
**మున్నేరు ప్రాజెక్టు నీటిని గార్ల, బయ్యారం, డోర్నకల్ తదితర సమీప ఖమ్మం రూరల్ మండలం ప్రాంతాలకు యివ్వాలి.**
**రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్**
**మహబూబాబాద్ జిల్లా డోర్నకల్, మహబూబాబాద్ నియోజక ఖమ్మం రూరల్, కామేపల్లి ప్రజల చిరకాల వంచ**

**మహాభుభబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 7**

ఈ ప్రాంత మున్నేరు ప్రాజెక్టు ప్రజల ఐదున్నర దశాబ్దాల కల అని, గార్ల, బయ్యారం, డోర్నకల్, కొరివి, కామేపల్లి తదితర మండలాల సాగునీటి అవసరాల కోసం డిజైన్ చేయబడ్డ ప్రాజెక్టును ఇప్పుడు ఈనగాచి నక్కల పాలైనట్లుగా ఉందని ప్రస్తుత మున్నేరు వరద నీరు దోపిడీ దారుల విధానంగా ఉందని పలువురు వక్తలు అన్నారు.

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎం. ఎల్ (న్యూడెమోక్రసీ) పార్టీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు జడ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ముఖ్య వక్తగా పాల్గొనగా, టీజేఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్రావు, తెలంగాణా విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, అడ్వకేట్ జంపాల విశ్వ, సీపీఐ ఎంఎల్ జరిగిన న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, సీపీఎం జిల్లా నాయకులు మండా రాజన్న, బీఆరెస్ మండల అధ్యక్షులు తాత గణేష్, మాస్ లైన్ మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యనారాయణ, టీడీపీ మండల నాయకులు నామా బాబురావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భీముడు నాయక్, వివిధ పార్టీల నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, మోకాళ్ళ మురళీ క్రిష్ణ, గుగులోత్ సక్రు, ఎనుగుల ఐలయ్య, నంబూరి మధు, న్యూడెమోక్రసీ నాయకులు తుడుం వీరభద్రం, యాకన్న, రామగిరి బిక్షం, మాదంశెట్టి నాగేశ్వరరావు, ఏపూరి వీరభద్రం, గౌని భద్రయ్య, తోకల వెంకన్నలు

ప్రసంగిస్తూ.... మున్నేరు పరివాహక ప్రాంతంలో ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాలోని పాలేరుకు మూడో పంటకు, వారి త్రాగునీటి అవసరాలకు తరలించుకపోవటం అత్యంత దుర్మార్గకరమైన చర్య అని వక్తలు విమర్శించారు.

ఈ ప్రాంత ప్రజల డిమాండ్ మేరకు 1969లో ఆనాటి దివంగత ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య ప్రాజెక్టు సర్వే కోసం ఆనాడే 1 లక్షరూపాయలు కేటాయించారని, ఆ తర్వాత 1985లో తెలుగు దేశం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ సర్వేకోసం 10 లక్షలు కేటాయించిందని, 1995లో ఈపాజెక్టు నిర్మాణం కోసం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసిందని, 2009లో నాటి ముఖ్య మంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం కోసం 136 కోట్లు మంజూరు చేస్తూ జీవో 1076ను విడుదల చేశారని వారు అన్నారు . వైస్సార్ మరణంతో ఈ ప్రాజెక్టు మూలన పడిపోయిందని వక్తలు ఆ సమావేశంలో వక్తలు ఆవేదన వ్యక్తం చేసారు.

కీ.శే. టంగుటూరి అంజయ్య నుండి వైయస్ రాజశేఖర్ రెడ్డి వరకు చంద్రగిరి, రెండేర్లగడ్డ, మున్నేరు పేర్లతో ఈప్రాజెక్టు కోసం జరిగిన సర్వేలు, ప్రతిపాదనలన్నీ ఈ ప్రాంత ప్రజల సాగునీటి, తాగునీటి అవసరాలు తీర్చేందుకు ఉద్దేశించినవేనని వారన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లా మంత్రులు ప్రధాన భూమిక పోషించి, సూర్యాపేట జిల్లాకు చెందిన మరో మంత్రి సహాయంతో ఈ మున్నేరు నీటి దోపిడీకి బాటలు వేశారని, ఈ నేపథ్యంలోనే హఠాత్తుగా మే 17, 2025న రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 98 ద్వారా మున్నేరు వరద ప్రాజెక్టు నీరును పాలేరు జలాశయంకు తరలించే కుట్ర కోసం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం 162.54 కోట్లు కేటాయించడం పట్ల వక్తలు విచారం వ్యక్తం చేసారు. ఈ మున్నేరు ప్రాజెక్టును సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 3 టి. ఎం. సిల నీటి సామార్థ్యం ఉన్న పాలేరు



లింకు కెనాల్ కు అనుసంధానం చేసి 10 టీఎంసీల నీటిని పాలేరు రిజర్వాయిర్ కు తరలించి తద్వారా ఆ రిజర్వాయర్ కింది వున్న 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు మూడో పంట కోసం ఆయా ఆయకట్టు స్థిరీకరణ కోసం ఈ ప్రాంత రైతుల ప్రయోజనానికి గండి కొడుతున్నారని వారు విమర్శించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్ధిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఈ విషయంలో ఈ ప్రాంత ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసారు. 100 సంవత్సరాల క్రితం నిర్మించ బడిన పాలేరు రిజరాయర్ కు కృష్ణా నది జలాలు, పాలేరు ఏరు నీరు, సీతారామ ప్రాజక్ట్ నుండి గోదావరి జలాలు అన్ని పాలేరు రిజర్వాయర్ కే అనుసంధానం చేయబడ్డాయని, గోదావరి నది నీటిని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా నీటిని పాలేరు రిజర్వాయర్ కు యివ్వటానికి ఉద్దేశించిన లింక్ కెనాల్ ను డైవర్ట్ చేసి మున్నేరు నీటిని దోపిడీకి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పాలకులు తెరలేపడం అన్యాయంగా ఉందని వారు ఆరోపించారు.

క్రిష్ణా, గోదావరి, పాలేరు నదుల వచ్చే నీళ్ళు సరిపోయినప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగా ఇక్కడ నీటిని దొంగిలించే పనికి పూనుకున్నారని పాకాల నుండి వచ్చే మున్నేరు, బయ్యారం చెరువు నుండి వచ్చే అలిగేరు నీళ్ళను కూడా పాలేరుకు తీసుక పోవటానికి ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం దుర్మార్గమైన చర్య అని వారన్నారు. ఎలాంటి సాగునీటి వసతులు లేక ఇబ్బందులు పడుతున్న ఈ ప్రాంత ప్రజలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీళ్ళు యిస్తామని డీపీఆర్ లో పెట్టిన అప్పటి తెరాస ప్రభుత్వం రీడిజైన్లో గార్ల, బయ్యారం మండలాలను తొలగించి సుదూర ప్రాంత్రాలకు, క్రిష్ణా నది ఆయకట్టు స్థిరీకరణకు గోదావరి జలాలను తీసుకెళుతూ ఈ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వారు మన తలాపున ఉన్న మన మున్నేరు వరద నీళ్ళను క్రిష్ణా ఆయకట్టు స్థిరీకరణ కోసం తీసుకెళ్తూ మన నోట్లో మన్ను కొడుతున్నారని, దీనినిఇక్కడి ప్రజలు, పార్టీలు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాలన్నారు. మున్నేరు ప్రాజెక్టు జలాలు ఈ ప్రాంత ప్రజల సాగునీటి అవసరాలకే ఉపయోగ పడాలని ఈ పాంత్రానికి అన్యాయం చేస్తూ పాలేరుకు తీసు కెళ్ళే నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని వారు ప్రభుత్వాన్ని డిమండ్ చేశారు. మున్నేరు ప్రాజెక్టు వీటిని గార్ల బయ్యారం, డోర్నకల్ తదితర పరివాహక ప్రాంత అవసరాలకు కేటాయించాలని, మున్నేరు జలాల దోపిడీ నుండి ఇక్కడ రైతంగా రక్షణ కోసం ఐక్య పోరాటానికి ముందుకు రావాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. అనంతరం మున్నేరు ప్రాజెక్టు జలాల రక్షణ కోసం ఐక్య వుద్యమానికి పూనుకోవాలని తీర్మానం ఆమోదించారు.

# బిచ్కుందలో బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**బిచ్కుంద మండలం నివాస్ న్యూస్ జూలై 7**

రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి బిచ్కుంద పర్యటన సందర్భంగా బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు శెట్పల్లి విష్ణు మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో లేని శ్రద్ధ అరెస్ట్ చేయడంలో ఉందనీ, మీరిచ్చిన దొంగ హామీలు అమలు చేసేవరకు బీజేపీ పార్టీ పోరాడుతుందన్నారు. హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడం సిగ్గుచేటు కచ్చితంగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తు, నిలదీస్తూ, అడ్డుకుంటామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీలు జాదోవ్ పండరి, ముత్యం పీరాజీ, ఉపాధ్యక్షులు కమ్మరి గంగాధర్, గణపతి, అడికే రాజు పటేల్, మొగులుగొండ,




జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లు దేశాయ్, ధన్నూర్ విట్టల్, బుడల గంగరాజ్, తదితరులను ముందస్తు అరెస్ట్ చేసి బిచ్కుంద పోలీస్ స్టేషన్లో బైండోవర్ చేయడం జరిగిందన్నారు.

# నల్లపరెడ్డి ఇంటిపై అల్లరిమూకల దాడి

నెల్లూరు ప్రతినిధి : కోవూరు మాజీ ఎంఎల్ఏ, సీనియర్ రాజకీయ నాయకులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటిపై అల్లరిమూకలు సోమవారం రాత్రి దాడి చేశాయి. కర్రలు, కత్తులు, గొడ్డళ్లతో నగరంలోని సుజాతమ్మ కాలనీలోని నల్లపురెడ్డి ఇంటిపై దాడికి పాల్పడ్డారు. సోమవారం సాయంత్రం కోవూరులో జరిగిన వైసిపి కార్యకర్తల సమావేశంలో ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై నల్లపరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనికి ప్రతిగా దాడి జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సమావేశం తరువాత అల్లరిమూకలు ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంట్లోకి ఒక్కసారిగా చొరబడ్డారు. ఆయన కారును పడదోశారు.

# మాంసం తినేవారికి పార్టీలో స్థానం లేదంటే బీజేపీ పార్టీ ఎలా బలపడుతుంది?



**హైదర్ బాద్ నివాస్ న్యూస్ జూలై 7**

సొంత పార్టీపై ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు వికారాబాద్ జిల్లా కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయం ప్రారంభించిన సందర్భంగా, కార్యకర్తలతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మీకు దేశ భక్తి, దైవ భక్తి ఉంటే ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ లో చేరండి, బీజేపీ లాంటి రాజకీయ పార్టీలో ఉండే అర్హత మీకు లేదు అంటూ కీలక వ్యాఖ్యలు చేసిన విశ్వేశ్వర్ రెడ్డి బీజేపీ రాజకీయ పార్టీ కాదని, దేశభక్తి పేరుతో వ్యక్తిగత స్వార్థం కోసం కొందరు పార్టీని బలహీనం చేస్తున్నారని పేర్కొన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాంసం తినేవారికి పార్టీలో స్థానం లేదంటే పార్టీ ఎలా బలపడుతుందని కార్యకర్తలను ప్రశ్నించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి పైన మోడీ ఇక్కడ నేను ఎలాగు గెలుస్తామని, అధ్యక్ష్య పదవుల కోసం కొట్టుకోవడం కాకుండా పార్టీని బలోపేతం చేయడానికి పని చేయాలని కార్యకర్తలను ఆదేశించిన బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

# శ్రీవారి భక్తులకు ఇకపై పుస్తక ప్రసాదం

**మతమార్పిడులు అరికట్టేందుకు టీటీడీ సరికొత్త వ్యూహం**
**దళితవాడల్లో విస్తృతంగా చేతి పుస్తకాల పంపిణీ**
**వైకుంఠం కంపార్ట్మెంట్లలోనూ నిరంతరం భక్తులకు పుస్తకాల వితరణ**
**టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు వెల్లడి**



**తిరుమల నివాస్ న్యూస్ జూలై 7**

దేశవ్యాప్తంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వైభవాన్ని సామాన్య ప్రజలకు సైతం అర్థమయ్యేలా చిన్న సైజులో చేతి పుస్తకాల రూపంలో ముద్రించి ప్రజలకు పంపిణీ చేయడం ద్వారా ధార్మిక ప్రచారాన్ని ముమ్మరం చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది.

విపరీతంగా పెరిగిపోతున్న మతమార్పిడులను అరికట్టేందుకు సరికొత్త వ్యూహంతో హిందూ ధర్మ ప్రచారాన్ని సామాన్య ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు సంకల్పించింది. శ్రీ వెంకటేశ్వర వైభవం, విష్ణు సహస్రనామం, వెంకటేశ్వర సుప్రభాతం, భజగోవిందం, లలితా సహస్రనామం, శివ స్తోత్రం, భగవద్గీత, మహనీయుల చరిత్ర, తదితర హిందూ దేవుళ్లకు సంబంధించిన పురాణాలు తదితర అంశాలతో సంబంధించిన ధార్మిక పుస్తకాలను ముద్రించి వాటిని దేశవ్యాప్తంగా రాష్ట్రంలో దళితవాడల్లో ఉచితంగా అందరికీ పంపిణీ చేయాలని నిర్ణయించినట్లు టిటిడి ధర్మకర్తల మండలి చైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు.

టీటీడీకి చెందిన హిందూ ధర్మ ప్రచార పరిషత్ విభాగం ద్వారా ఈ ధార్మిక చేతి పుస్తకాలను చిన్న సైజులో భక్తులకు సౌకర్యవంతంగా ముద్రించి దేశవ్యాప్తంగా పంపిణీ చేయడం కాకుండా తిరుమల తిరుపతిలలో కూడా భక్తులకు శ్రీవారి పుస్తక ప్రసాదంగా అందజేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. తిరుమలలో శ్రీవారికి దర్శనం కోసం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లలో వేచి ఉండే భక్తులకు ఇలాంటి ధార్మిక చేతి పుస్తకాలను అందజేయడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని వాటిని పూర్తిగా అధ్యయనం చేసి భక్తుల్లో ఆధ్యాత్మికత పెంచేందుకు దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

ఇందుకు టీటీడీ నిధులను ఏమాత్రం వినియోగించే అవసరం లేకుండా కోట్లాది పుస్తకాలను ముద్రించేందుకు అందుకే ఖర్చును భరించేందుకు అనేకమంది దాతలు ముందుకు వచ్చారని వారి సహకారంతో ఈ హ్యాండ్ బుక్స్ ముద్రించి ధర్మ ప్రచార పరిషత్ ద్వారా అన్ని ప్రాంతాలకు పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు టిటిడి చైర్మన్ బిఆర్. నాయుడు వివరించారు.

# కాంగ్రెస్ ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లను నియమించిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 7**

1.ఖమ్మం- వంశీచంద్‌రెడ్డి
2.నల్గొండ- సంపత్ కుమార్
3.మెదక్- పొన్నం ప్రభాకర్
4.వరంగల్- అడ్లూరి లక్ష్మణ్
5.హైదరాబాద్- జగ్గారెడ్డి
6.రంగారెడ్డి- శివసేనారెడ్డి
7.ఆదిలాబాద్- అనిల్ కుమార్ యాదవ్
8.కరీంనగర్- అద్దంకి దయాకర్
9.మహబూబ్‌నగర్- కుసుమ కుమార్
10.నిజామాబాద్- అజ్మత్ హుస్సేన్

# అంబార్ ప్యాకెట్ క్లూ తో దొంగతనం కేసును చేదించిన పోలీసులు




**మంథని మండలం నివాస్ న్యూస్ జులై 7**

గత నెల జూన్ 17 తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు లక్ష్మి, మెడలోని పుస్తెల తాడును దొంగతనం కేసును పోలీసులు చేదించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా అంబార్ ప్యాకెట్ ఆధారంగా పోలీసులు నిందితుల్ని అరెస్టు చేశామన్నారు. మంథని టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు గౌడ్, మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన వివరాలు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోనిధర్మారం గ్రామంలో గత నెల 17న రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న వృద్ధురాలు లక్ష్మి ఇంట్లోకి తండ్రి కొడుకులైనా రాయినేని మల్లయ్య రాయినేని అనిల్, అనే ఇద్దరు వ్యక్తులు వృద్ధు రాలు ఇంట్లోకి ప్రవేశించ డానికి ముందుగా కరెంటు కట్ చేసి తలుపులు ధ్వం సం చేసి ఆమె మెడలోని పుస్తెలతాడు తెంపుకొని పారిపోయారని తెలిపారు. వృద్ధురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బ్లూ కోర్టు పెట్రోలింగ్ తోపాటు ఐడి పార్టీని కూడా అప్రమత్తం . చేసి అంబారు ప్యాకెట్ ఆధారంగా నిందితులిద్దరిని పట్టుకొని వీరిని రిమాండ్ కు తరలిస్తున్నామని సిఐ రాజు గౌడ్ వెల్లడించారు. మంథని డివిజన్ లో వివిధ దొంగతనాలు కూడా పోలీసుల సహకారముతో త్వరగా చేదించామని, ఆయన తెలిపారు ఈ సమావేశంలో మంథని ఎస్ఐ దేగ రమేష్, ముత్తారం ఎస్సై నరేష్, రామగిరి ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది దువ్వాసి రమేష్, బంగ్లా రాజకుమా ర్, శివ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్పీలకు గౌరవ వేతనం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి

**ఆర్పీల సమస్యలు పరిష్కరించాలంటూ**
**ఎమ్మెల్యే మందుల సామేలు గారికి వినతిపత్రం అందజేత**
**ఆర్పీల యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి**



**సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ జులై 7**

ఆర్పీలకు గౌరవ వేతనం 21000/బి రూపాయలు అందించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు గారికి ఆయన క్యాంపు కార్యాలయం తిరుమలగిరిలో మర్యాదపూర్వకంగా ఆర్ పి యూనియన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్పీలకు శ్రీనిధి నుండి పావలా వడ్డీ వీఎల్ఆర్ నుండి వచ్చిన రూపాయలను 6000 రూపాయలు ఆర్పీలకు జీతాలు అందిస్తున్నారని ఈ ఆరువేల రూపాయలతో ఆర్పీల కుటుంబాలు ఎంతో దీనస్థితిలో చాలీచాలని జీతాలతో సంసార జీవితాన్ని సాగించడం చాలా కష్టంగా ఉందని తమకు గౌరవమైన వేతనం అందించి మమ్మల్ని ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించి గౌరవప్రదమైన వేతనం ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ని కలిసి వినతిపత్రం అందజేస్తూ ఆర్పీలను ప్రభుత్వ చేపట్టినటువంటి అన్ని రకాల ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా ఆర్పీలు అన్ని మున్సిపాలిటీ కేంద్రాల్లో నిర్వహించే ప్రభుత్వ కార్యక్రమాలకు తమ సేవలు అందిస్తున్నామని తెలియజేస్తూ గత ప్రభుత్వాలు ఆర్పీలను పట్టించుకునే పరిస్థితి లేదని ఇప్పుడైనా ఇందిరమ్మ రాజ్యం తెలంగాణ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్పీల సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని ఇట్టి విషయాలను జూలై 14న తుంగతుర్తి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వస్తున్నారని తెలుసుకొని మందుల సామేలుగారికి ఆర్పీల సమస్యలను విన్నవించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లి ఆర్పీల సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని ఆర్పీలు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు మంత్రాల పద్మ, నూకల విజయ,దొంతగాని నాగమణి, పద్మ,సావిత్ర తదితరులు పాల్గొన్నారు.

# శివయ్యా నీకు తెలివి ఉండే నా తలరాత ఇలా రాసావా? దేవుడికి లేఖ రాసి



**రాజన్న సిరిసిల్ల జిల్లా నివాస్ న్యూస్ జులై 7**

ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు నీకు తెలివి ఉండే నా తలరాత ఇలా రాసావా? నీ కొడుకు అయితే ఇలానే రాస్తావా? మేము నీ కొడుకులం కాదా? అంటూ దేవుడిని నిలదీస్తూ లేఖ రాసిన రోహిత్ అనే యువకుడు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడకు చెందిన దీటి రోహిత్(25) అనే వ్యక్తి ఎమ్మెస్సీ పూర్తి చేసి ప్రస్తుతం బీఎడ్ చదువుతుండగా, డాక్టర్ అవ్వాలనే తన కల నెరవేరక ఎప్పుడూ అసంతృప్తిగానే ఉంటాడని తెలిపిన కుటుంబ సభ్యుల దీంతో జీవితంపై విరక్తి చెంది, దేవుడికి లేఖ రాసి ఆత్మహత్యకు పాల్పడిన రోహిత్ ఒక మంచి ఆత్మహత్య లేఖ రాయాలన్న తన కోరిక నెరవేరిందని, చావడం కంటే బ్రతకడంలోనే బాధ ఎక్కువ అంటూ లేఖ రాసి ఆత్మహత్య చేసుకున్న యువకుడు రోహిత్.

# కొత్త రకం 'గోల్డెన్ వీసా' ప్రకటించిన యూఏఈ

**నామినేషన్ ఆధారిత గోల్డెన్ వీసాల జారీకి యూఏఈ సన్నాహాలు**
**ఈ కొత్త రకం గోల్డెన్ వీసాలు జారీ తొలుత భారత్, బంగ్లాదేశ్ వాసులకు**
**భారత్‌లో రయాద్ గ్రూప్ అనే కన్సల్టెన్సీని ఎంపిక చేసిన యూఏఈ**

**హైదర్ బాద్ నివాస్ న్యూస్ జూలై 7**




యూఏఈ సరికొత్త గోల్డెన్ వీసాలను ప్రకటించింది. ఇప్పటికే యూఏఈ అందిస్తున్న గోల్డెన్ వీసాలకు విశేష ఆదరణ లభిస్తుండగా, తాజాగా మరిన్ని రకాల గోల్డెన్ వీసాలను అందుబాటులోకి తెచ్చేందుకు యూఏఈ సిద్ధమైంది. ఇప్పటివరకు స్థిరాస్తుల కొనుగోలు, వ్యాపార రంగంలో భారీ పెట్టుబడులు పెట్టేవారికి గోల్డెన్ వీసాలను జారీ చేస్తుండగా, ప్రస్తుతం నామినేషన్ ఆధారిత గోల్డెన్ వీసాలను జారీ చేయడానికి సన్నాహాలు చేస్తోంది తొలుత ఈ కొత్త రకం గోల్డెన్ వీసాల జారీని భారత్, బంగ్లాదేశ్ దేశాల పౌరులకు అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీని కోసం భారత్‌లో రయాద్ గ్రూప్ అనే కన్సల్టెన్సీని ఎంపిక చేశారు. ఇప్పటివరకు భారత్ నుంచి దుబాయ్ గోల్డెన్ వీసా పొందేవారు స్థిరాస్తిలో కనీసం 20 లక్షల ఏఈడీ (సుమారు రూ.4.66 కోట్లు) పెట్టుబడి పెట్టేవారు లేదా వ్యాపారంలో భారీగా నిధులు ఇన్వెస్ట్ చేసేవారు. అయితే, కొత్తగా ప్రవేశపెట్టిన నామినేషన్ ఆధారిత వీసా విధానంలో లక్ష ఏఈడీలు (దాదాపు రూ.23.30 లక్షలు) ఫీజు చెల్లించడం ద్వారా జీవితకాలం చెల్లుబాటు అయ్యే వీసాను పొందవచ్చని సంబంధిత వర్గాలు ఓ వార్తా సంస్థకు తెలిపాయి. ఈ విధానం ద్వారా మూడు నెలల్లో 5 వేల మందికి పైగా భారతీయులు దరఖాస్తు చేసుకుంటారని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా కన్సల్టెన్సీ రయాద్ గ్రూప్ ఎండీ రయాద్ కమల్ అయూబ్ మాట్లాడుతూ, భారతీయులు యూఏఈ గోల్డెన్ వీసా పొందేందుకు ఇదొక సువర్ణావకాశంగా అభివర్ణించారు. ఈ వీసాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా యాంటీ మనీలాండరింగ్, క్రిమినల్ రికార్డులు, సోషల్ మీడియా ఖాతాలను తనిఖీ చేస్తామని చెప్పారు. అంతేకాకుండా, ఆర్థికం, వాణిజ్యం, సైన్స్, స్టార్టప్, ఉద్యోగ సేవలు వంటి రంగాల్లో యూఏఈ మార్కెట్‌కు వారు ఏ విధంగా ఉపయోగపడతారో కూడా పరిశీలిస్తామని, ఆ తర్వాత తుది నిర్ణయం కోసం దరఖాస్తును ప్రభుత్వానికి పంపుతామని ఆయన వెల్లడించారు. దరఖాస్తుదారులు దుబాయ్ సందర్శించాల్సిన అవసరం లేకుండానే వారి స్వదేశం నుంచి ముందస్తు అనుమతి తీసుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఆన్‌లైన్ పోర్టల్, వన్ వాస్కో కేంద్రాలు (వీసా సేవల కంపెనీ), ప్రత్యేక కాల్ సెంటర్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. ఈ రకం గోల్డెన్ వీసా పొందిన వ్యక్తులు తమ కుటుంబ సభ్యులను దుబాయ్‌కు తీసుకురావడంతో పాటు సహాయకులను, డ్రైవర్లను నియమించుకోవచ్చని, స్థానికంగా ఏదైనా వ్యాపారం లేదా ఉద్యోగం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ నామినేషన్ ఆధారిత వీసా జీవితాంతం చెల్లుబాటు అవుతుందని ఆయన వివరించారు. ఈ పైలట్ ప్రాజెక్టును త్వరలో చైనా, ఇతర దేశాలకు విస్తరించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# భూమికి ఆవైపునమినీ భారతదేశం ప్రధానితో పాటు 40 శాతం మంది మనోళ్లే

**ఢిల్లీ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ జూలై 7**



మికి ఈ వైపున 150 కోట్ల మందితో ఉన్న భారతదేశం గురించి మనందరికీ తెలుసు. కానీ, భూమికి ఆ వైపున కూడా ఓ మినీ భారత దేశం ఉన్న సంగతి తెలుసా? వందల ఏళ్ల కిందటే మనవాళ్లు అక్కడ చెరుకు తోటల్లో పనికి వెళ్లి స్థిరపడి పోయిన సంగతి తెలుసా? ఆ దేశం నుంచి క్రికెటర్లు అంతర్జాతీయ స్థాయిలో ఆడిన విషయం తెలుసా..? ఇప్పుడు భారత ప్రధాని మోదీ ఆ దేశంలో పర్యటిస్తూ.వారి/మన మూలాలను గుర్తు చేశారు.

సునీల్ నరైన్.. ఐపీఎల్ (ఇండియన్ ప్రీమియర్ లీగ్)లో అందరికీ పరిచయమే.. దినేష్ రామ్ దిన్, రవి రాంపాల్ కూడా అంతర్జాతీయ క్రికెట్ ఆడారు. వీరి దేశం పేరు ట్రినిడాడ్ అండ్ టొబాగో. కరీబియన్ దీవులకు చెందిన వీరంతా వెస్టిండీస్ పేరిట క్రికెట్ ఆడారు. తాజాగా భారత ప్రధాని మోదీ ట్రినిడాడ్-టొబాగోలో పర్యటిస్తున్నారు. కరీబియన్ దీవుల్లోని ఈ దేశ ప్రధాని కూడా భారత సంతతి వారే. ఆయన పేరు కమలాప్రసాద్ బిస్సేస్సర్. ట్రినిడాడ్-టొబాగో జనాభాలో 42 శాతం భారత సంతతివారే కావడం విశేషం.

గత గురువారం మోదీ ట్రినిడాడ్ అండ్ టొబాగో రాజధాని పోర్ట్ ఆఫ్ స్పెయిన్ చేరుకోగా ఆయనకు సంప్రదాయ భోజ్ పురి చౌతల్ (జానపాద గీతం)తో ఘన స్వాగతం లభించింది. ఇది రెండు దేశాల కల్చరల్ అనుబంధాన్ని చాటుతోందని మోదీ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

ట్రినిడాడ్ ప్రధాని కమలా పూర్వికులది బిహార్ లోని బక్సర్ అని మోదీ గుర్తుచేశారు. మరోవైపు మోదీ.. 25 ఏళ్ల కిందట తాను వచ్చినపపుడు బ్రయాన్ లారా కవర్ డ్రైవ్, పుల్ షాట్లను బాగా చర్చించుకున్నామని తెలిపారు. ఇప్పుడు నరైన్, నికొలస్ పూరన్ గురించి మాట్లాడుకుంటున్నట్లు తెలిపారు.

కాగా, బ్రిటిష్ పాలనలో ఉండగా.. 19వ శతాబ్దంలో భారత దేశం నుంచి ఒప్పంద కార్మిక వ్యవస్థ ప్రకారం ట్రినిడాడ్ అండ్ టొబాగో తీసుకెళ్లారు. 1845-1917 మధ్య అప్పటి అవిభాజ్య భారత దేశం నుంచి 1.43 లక్షల మందిని తరలించారు. ఎక్కువగా ఉత్తర భారతం వారే. మరీ ముఖ్యంగా యూపీ, బిహార్ వారు. అందుకే అక్కడ బోజ్ పురి మాట్లాడేవారు ఎక్కువగా ఉంటారు. గిర్మిట్ అనే వలస ఒప్పందం మేరకు మూడేళ్లు పనిచేసేందుకు వెళ్లి వెనక్కు తిరిగి రావొచ్చు. కానీ, చాలామంది అక్కడే స్థిరపడిపోయారు. ఇప్పుడు ట్రినిడాడ్ అండ్ టొబాగో 14 లక్షల జనాభాలో 42 శాతంపైగా భారత సంతతివారే.

# గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి..

**త్వరలో వంటశాల, షాపింగ్ కాంప్లెక్స్, కళ్యాణ మండపం నిర్మాణ పనులు ప్రారంభం**
**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి.**





హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 7

పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గుడి అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించారు. ప్రధానంగా నిత్య అన్నదానం కోసం ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక కిచెన్ తోపాటు.. వివాహాది శుభకార్యాల కోసం కళ్యాణమండపం, శాలహారం, గుడి ఆదాయం కోసం దుకాణాల సముదాయం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు పాండు, మాజీ ఎంపీటీసీ రాజు, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, శ్రీనివాస్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.100తో వారసత్వ భూముల రిజిస్ట్రేషన్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 7 అమరావతి గ్రామ/వార్డు సచివాలయాల్లో నామమాత్ర ఫీజుతో.. వారసత్వ భూముల సంక్రమణ భాగస్వామ్య (సక్సెషన్) రిజిస్ట్రేషన్‌లు త్వరలో జరగనున్నాయి.

# అంతరిక్షం నుంచి ఇస్రో ఛైర్మన్ తో మాట్లాడిన శుభాంశు శుక్లా




**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 7**

ప్రస్తుతం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుక్లా యాక్సియమ్-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌లో పరిశోధనలు ఆరోగ్యం, మిషన్ పురోగతి, శాస్త్రీయ ప్రయోగాలపై ఇస్రో ఛైర్మన్ కు వివరణ ఈ మిషన్ పరిశోధనలు గగన్‌యాన్‌కు అత్యంత కీలకమని స్పష్టం చేసిన ఇస్రో భారత ప్రతిష్టాత్మక గగన్‌యాన్ మిషన్‌కు కీలకమైన సమాచారాన్ని అందిస్తూ, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) నుంచి భారత వ్యోమగామి శుభాంశు శుక్లా ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్‌తో మాట్లాడారు. యాక్సియమ్-4 (ఏఎక్స్-4) మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌లో ఉన్న శుక్లా, జూలై 6న ఇస్రో ఛైర్మన్‌కు ఫోన్ చేసి తన ఆరోగ్యం, మిషన్ పురోగతి, నిర్వహిస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి వివరించినట్లు ఇస్రో సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ సంభాషణ సందర్భంగా, శుక్లా చేపడుతున్న ప్రయోగాల గురించి ఛైర్మన్ నారాయణన్ ఆరా తీశారు. మిషన్ పూర్తయ్యాక సవివరమైన డాక్యుమెంటేషన్ అందించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. ఈ మిషన్ నుంచి లభించే పరిశోధనలు, ఫలితాలు భవిష్యత్తులో భారత్ చేపట్టనున్న గగన్‌యాన్ మానవసహిత అంతరిక్ష యాత్రకు అత్యంత కీలకం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ చర్చలో ఇస్రోకు చెందిన పలువురు సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. ప్రస్తుతం తాను ఐఎస్ఎస్‌లో నిర్వహిస్తున్న శాస్త్రీయ అధ్యయనాల లక్ష్యాలు, ఎదురవుతున్న సవాళ్లపై శుక్లా వారికి అప్‌డేట్స్ ఇచ్చారు. ఈ మిషన్‌కు ఇస్రో నిరంతరం మద్దతు అందిస్తుందని నారాయణన్ పునరుద్ఘాటించారు. ప్రయోగానికి ముందు శుక్లాకు మార్గనిర్దేశం చేసిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. అదేవిధంగా, మిషన్ సంసిద్ధతలో భాగంగా స్టాండ్‌బై వ్యోమగామిగా ఉన్న ప్రశాంత్ బాలన్ నాయర్‌తో కూడా ఇస్రో అధికారులు నిరంతరం చర్చిస్తున్నట్లు తెలిపారు.

# ముంబై దాడుల్లో పాక్ ఆర్మీకి నేను అత్యంత నమ్మకమైన ఏజెంట్ ఒప్పుకున్న తహవ్వూర్ రాణా




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 7**

తహవ్వూర్ రాణా కొన్ని వారాల కిందట అమెరికా నుంచి భారత ప్రభుత్వం నిందితుడు. 2008లో దేశ ఆర్థిక రాజధాని ముంబైలో వరుసప్రస్తుతం ఎన్ఐఏ కస్టడీలో జరుగుతున్న దర్యాప్తులో రాణా 26/11 ముంబై టెర్రర్ దాడులో తన పాత్ర గురించి షాకింగ్ విషయాలను బయటపెట్టాడు. తాను పాక్ ఆర్మీకి అత్యంత నమ్మకమైన ఏజెంట్ గా పనిచేసినట్లు రాణా చెప్పటం దర్యాప్తు అధికారులను కూడా షాక్ కి గురిచేసింది. ముంబైలో 2008లో జరిగిన దాడుల సమయంలో తాను పాక్ ఆర్మీకి ఎలా సహాయం చేశాననే విషయాలను కూడా ముంబై క్రైమ్ అధికారులకు రాణా వెల్లడించాడు. 64 ఏళ్ల రాణా దాదాపు 17 ఏళ్ల తర్వాత ముంబై అలాగే తాజా హెూటల్ దాడుల కేసులో ప్రస్తుతం దర్యాప్తును ఎదుర్కొంటున్నాడు. 2008 ముంబై ఉగ్రదాడుల్లో ఏకంగా 166 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ దాడుల కోసం తాను ముంబైలోని అనేక ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించినట్లు చెప్పాడు. లష్కర్ ఉగ్రవాదులు తాజ్ హెూటల్ పై దాడి చేస్తున్నప్పుడు తాను ఆ ప్రాంతంలో ఉన్నట్లు వెల్లడించాడు రాణా. గల్ఫ్ యుద్ధం సమయంలో తనను సౌదీ అరేబియాకు పంపారని, తద్వారా లష్కర్ పెద్ద నెట్వర్క్ గా ఏర్పడిందనే సంకేతాలను ఇచ్చినట్లు ఒప్పుకున్నాడు. అలాగే డేవిడ్ హెడ్లీ ఉగ్రవాదులకు ట్రైనింగ్ సెషన్స్ కూడా నిర్వహించినట్లు దర్యాప్తు అధికారులతో చెప్పాడు. లష్కర్ ఉగ్రసంస్థ చీఫ్ హాఫీజ్ సయద్ తరఫున రాణాతో పాటు అతని మిత్రుడు డేవిడ్ హెడ్లీ ముంబై దాడులకు రెక్కీ నిర్వహించటం నుంచి అన్ని రకాల సహాయాలు అందేలా దాడికి సహకరించినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో తేలింది. ఈ క్రమంలో రాణా ప్లాన్ చేయటంతో పాటు డేవిడ్ వీసా ప్రాసెసింగ్, తప్పుడు పత్రాల సృష్టిలో భాగస్వామిగా అధికారులు తేల్చారు. దీంతో రాణాపై నేరపూరిత కుట్ర, భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం, హత్య, ఫోర్జరీ, చట్టవిరుద్ధ కార్యకలాపాల చట్టాల కింద అభియోగాలు మోపబడ్డాయి. దాడుల్లో కీలక సూత్రధారిగా పరిగణలో ఉన్న నిందితుడు.

# 98 99 సంవత్సరాలు చదివిన పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు 15 సీలింగ్ ఫ్యాన్లు వితరణ




**నూగూరువెంకటాపురం నివాస్ న్యూస్ జూలై 7**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గల జడ్.పి.ఎస్. ప్రభుత్వ పాఠశాలకు, సోమవారంరోజు పదో తరగతి పూర్వ విద్యార్థులైన 1998 . 99 సంవత్సరంలో చదివిన విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు విజ్ఞప్తి మేరకు విద్యార్థుల సౌకర్యార్థం 15 సీలింగ్ ఫ్యాన్స్ పాఠశాలకు వితరణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో, చిడెం రవి కుమార్. రామ్ శంకర్, శేషాద్రి ,నరేష్ ,కె ప్రసాద్, ఎ.రవికిరణ్, కె రాంబాబు, ఎస్ .రామారావు పాల్గొన్నారు. వారికి పాఠశాల పక్షాన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు.

# 60 లక్షల నిధులతో బీ టి రోడ్ నిర్మాణం

**ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది**
**ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతాం**






**ములుగు నివాస్ న్యూస్ జూలై 7**

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతామని మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలో అంతర్గత సి.సి. రోడ్ల నిర్మాణము అంచనా విలువ రూ? 55.00 లక్షల పనులను, ఎన్ హెచ్ 163 చిన్నబోయినపల్లి నుండి పెద్ద వెంకటాపూర్ వరకు ఒక కోటి 60 లక్షల నిధులతో బిటి రోడ్డు నిర్మాణం, షాపల్లి గ్రామం లో 70 లక్షల నిధులతో అంతర్గత సి సి రోడ్డు నిర్మాణం పనులను తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి శంకుస్థాపన చేశారు. చిన్నబోయిన పల్లి నేషనల్ హైవే రోడ్డు మార్గంలో వనమహోత్సవం లో భాగంగా కలెక్టర్ తో కలిసి మంత్రి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అన్నారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, అందరు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములై ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. దశలవారిగా ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీర భద్రం, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.


# మహేష్ బాబుకు నోటీసులు జారీ చేసిన కన్స్యూమర్ ఫోరం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 7**

సాయి సూర్య డెవలపర్స్ పై నమోదైన ఫిర్యాదులో మూడవ ప్రతివాదిగా మహేష్ బాబును చేర్చిన పిటిషనర్లు మహేష్ బాబు ఫోటోతో ఉన్న బ్రోచర్ చూసి మోసపోయి, బాలాపూర్‌లో ఒక ప్లాట్ కోసం సాయి సూర్య డెవలపర్స్ సంస్థకు రూ.34,80,000 చెల్లించామని రంగారెడ్డి జిల్లా కన్స్యూమర్ ఫోరంకు ఫిర్యాదు చేసిన బాధితులు కొద్ది రోజుల తరువాత అసలు లేఅవుట్ లేదని తెలిసి డబ్బులు తిరిగి ఇవ్వమని కోరితే, కేవలం రూ.15 లక్షలు చెల్లించారని, తమకు న్యాయం చేయాలని కన్స్యూమర్ ఫోరంలో పిటిషన్ దాఖలు చేసిన బాధితులుబాధితుల ఫిర్యాదు మేరకు మహేష్ బాబును, రియల్ ఎస్టేట్ సంస్థ నిర్వాహకులను విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసిన రంగారెడ్డి జిల్లా కన్స్యూమర్ ఫోరం.

# ఆగస్టు 27 నుంచి కాణిపాక వరసిద్దుడి బ్రహ్మోత్సవాలు



**చిత్తూరు జిల్లా నివాస్ న్యూస్ జులై 7**

కాణిపాకం ఏపీలోని చిత్తూరు జిల్లా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలు ఆగస్టు 27 నుంచి సెప్టెంబరు 16 వరకు 21 రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ పెంచల కిషోర్ ప్రకటించారు. ఆగస్టు 27న వినాయకచవితి, రాత్రి గ్రామోత్సవం, 28న ఉదయం ధ్వజారోహణం, రాత్రి హంస వాహనం సేవలు నిర్వహించనున్నారు. సెప్టెంబరు 5న ధ్వజావరోహణం, వడాయత్తు ఉత్సవం, ఏకాంత సేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయిని ఈవో పెంచల కిషోర్ తెలిపారు.

# చుక్క రమేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన తెలంగాణ మంత్రి సీతక్క

**చుక్క రమేష్ కుటుంబానికి అండగా ప్రభుత్వం ఉంటుంది**
**రమేష్ మరణాన్ని కొంత మంది స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు**





**ములుగు. నివాస్ న్యూస్ జూలై 7**

గోవిందరావు పేట మండలం చల్వాయి గ్రామంలో ఇటీవలే 4 రోజుల క్రితం ఉరి వేసుకొని మృతి చెందిన చుక్క రమేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకే పేదోడి స్వంత ఇంటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ పథకం తీసుకురావడం జరిగిందని అందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు అదే విధంగా ఐటీడీఏ ద్వారా మరో 1500 ఇళ్లు మంజూరు చేయడం జరిగింది ఇటీవలే కాలంగా కొంత మంది తమ రాజకీయ ప్రయోజనాలకు కోసం శివ రాజకీయాలకు పూనుకోవడం బాధాకరం అని నియోజక వర్గం లోని ప్రజలు ఎవ్వరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ప్రతి పక్షాల నాయకుల మాటలు ప్రజలు ఎవ్వరు నమ్మొద్దని ఇంకా రెండవ విడత లో మిగితా అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వడం జరుగుతుందని గత 10 ఏండ్ల బి ఆర్ ఎస్ పాలనలో ఎంత మందికి ఇల్లు ఇచ్చారో ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని మీరు 10 ఏండ్లలో 1000 ఇండ్లు కూడా ఇవ్వలే ఇచ్చిన ఇండ్లలో సగం ఇండ్లు పూర్తి కాలే మేము అధికారములోకి వచ్చిన 18 నెలలోనే ములుగు నియోజక వర్గం లో 500 0 వేల ఇండ్లు ఇచ్చామని ఎదుటి వాళ్ళను విమర్శించే ముందు మనం ఏమి చేశామో ఒక్క సారి ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిది ఇక నైనా శివ రాజకీయాలు మానుకుంటే బాగుంటుంది అని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లలో పెద్ద మాయజాలం..!

**ఇందిరమ్మ ఇళ్ల కమిటీల దుర్వినియోగం..!**
**ఇందిరమ్మ ఇళ్లకు నిధులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే..!**
**ఇంద్రమ్మ ఇళ్ల మంజూరులో అన్యాయం**





హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధినివాస్ న్యూస్, జూలై 7:

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందా లేదా అన్న అంశంపై స్పష్టత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకుడు, సుప్రీంకోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశాడు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన నిధులు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేసీఆర్ హయాంలోనే విడుదల చేసినట్లు ప్రజలకు తెలిసిందే. అయితే భద్రాచలం నియోజకవర్గంలో అర్హులైన బీజేపీ కార్యకర్తలందరికీ ఒక్క ఇంటిని కూడా మంజూరు చేయకుండా, రాజకీయ ప్రేరణతో పథకాన్ని అమలు చేయడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. కేంద్ర నిధులను రాష్ట్రానికి తీసుకురావడానికి మోదీ, కేంద్ర మంత్రులు సహకరిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆర్థిక వనరులు ఉన్నవారికి ఇళ్లు మంజూరు చేయడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించాడు. పేద ప్రజలు, అర్హులు, క్షేత్రస్థాయిలో ఉన్న బీజేపీ కార్యకర్తలు ఇళ్లకు న్యాయం కోసం ఎదురు చూస్తున్నారని, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు రాజకీయ మదంలో అర్హులను బహిష్కరిస్తున్నారని విమర్శించాడు. "మోదీ ఇవ్వడం కేంద్ర నిధులు... కానీ దానిపై హక్కు కల్పించుకునేలా వ్యవహరిస్తున్న కమిటీ సభ్యుల తీరు ప్రజాస్వామ్యానికి భంగం," అని పిట్టా శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించాడు. అంతేగాక, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నప్పటికీ, స్థానిక స్థాయిలో అధికారులు మరియు కమిటీల తీరు వల్ల కేంద్ర, రాష్ట్రాల మధ్య సహకారంతో వచ్చే పథకాలు పూర్తిస్థాయిలో ప్రజలకు చేరడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశాడు.

# టీటీడీ చైర్మన్ గా బీఆర్ నాయుడు పదవీబాధ్యతలు చేపట్టాక.తిరుమలలో సామాన్యభక్తులకు ఒక్కొక్కటిగా సౌకర్యాలు , సదుపాయాలు మెరుగవుతున్నాయి




తిరుమల నివాస్ న్యూస్ జులై 7

అందులో భాగంగా ఈ యేడాది మార్చి నెల 6వ తేదీ నుండి అన్నదానంలో భక్తులకు వడ్డించే అన్నప్రసాదంలో అదనంగా 'వడ' ను పంపిణీ చేయడాన్ని చైర్మన్ బీఆర్ నాయుడు చేతుల మీదుగా మొదలైంది

మొదటిదశలో భాగంగా మధ్యాహ్నం భోజనంలో రోజుకు 30 నుంచి 35 వడలను మార్చి 6వ తేదీన నుండి భక్తులకు టీటీడీ వడ్డిస్తుంది.

రెండవ దశలో భాగంగా ...నేటి నుండి ఈవనింగ్ సెషన్ లో మరో 35 వేల వడలను....అంటే రోజుకు 70 నుండి 75 వేల వడలను, నిరంతరాయంగా భక్తులకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చైర్మన్ బీఆర్ నాయుడు ప్రారంభించారు

శెనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు, కొత్తిమీర, పుదీనా, సోంపు తదితర దినుసులతో ... సిబ్బంది వడలను రుచికరంగా తయారు చేసి...భక్తులకు వడ్డిస్తున్నారు.

ఇకపై ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అన్నప్రసాదంలో వడలు వడ్డింపు.

# చేనేత, జౌళిశాఖలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

అమరావతి బ్యూరో : జాతీయ చేనేత అభివృద్ధి పథకంలో భాగంగా చిన్న క్లస్టర్ల అభివృద్ధికి క్లస్టర్ అభివృద్ధి కార్యనిర్వాహకులు (సిడిఇ), టెక్స్‌టైల్ డిజైనర్స్ (టిడి) కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళిశాఖ కమిషనర్ జి రేఖారాణి తెలిపారు. క్లస్టర్ అభివృద్ధి కార్యనిర్వాహకులు పోస్టులు 5, టెక్స్‌టైల్ డిజైనర్ పోస్టులు 5 భర్తీ చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్లస్టర్ అభివృద్ధి కార్యనిర్వాహకుల పోస్టులకు హ్యాండ్లూమ్ టెక్నాలజీ లేక టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిగ్రీ, డిప్లమోలతోపాటు రెండేళ్ల అనుభవం కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా కంప్యూటర్ పరిజ్ఞానం, ఎంఎస్ వరల్డ్, ఎక్స్ఎల్ పవర్‌పాయింట్, రికార్డులు, ఖాతా పుస్తకాల నిర్వహణలో పరిజ్ఞానం కలిగి ఉండాలని తెలిపారు.